ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఉదయం ★ Regd.A-309.

17-264
110847

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 98 అం॥ వరకు తొలి అం॥ 18		4-00
కంట్రాక్టు 100 అం॥ 12 నెలలకు	,,	8-00
కంపెనీలు టెండర్లు కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానికంగా	పోస్టుద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు. 28-00	28-00	85-20
అర్ధ సంవత్సరానికి	రు. 12-00	15-00	18-60
మూడు నెలలకు	రు. 6-25	8-00	9-80

సంపుటి 4 : సంచిక 135 * సికిందరాబాద్ 17-2-1964 సోమవారం * 4 పేజీలు : 7 నయా పైసలు

నగరంలో రష్యన్‌సర్కస్ ప్రదర్శనంలో ఘోర ప్రమాదం

ప్రేక్షకులగ్యాలరీ కూలిపోయి 200 మందికి గాయాలు

వినోదానికిబదులు విషాదంఎదురైన దయనీయ స్థితి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు ఫిబ్రవరి 16

రాజధానినగరంలోని యాపన్మ ది ప్రజలు ఉత్కంఠతో ఎదురు చూచిన సోవియట్ సర్కస్ తొలిప్రదర్శనం ప్రారంభమైన 45 నిమిషాల సమ్మట (సరిగా వేటి రాత్రి 8-15 గంటలకు) 10వేల మందికిపైగా పురుషులు, స్త్రీలు, పిల్లలు ఇసుక వేస్తే రాలనంతగా కిక్కిరిసి కూర్చొన్న 10 అంచల వెదుళ్ళ గ్యాలరీ లిప్తపాటులో హఠాత్తుగా పేక మేడవలె కూలిపోయిన దారుణ సంఘటనలో సుమారు రెండువందల మంది గాయపడ్డారు.

ప్రదర్శనం ప్రారంభంలో 10 నిమిషాలపేపు ఉపన్యాసాలు కొనసాగాయి. సర్కస్ ప్రదర్శనం ఆరంభమైనది రెండు అయిటమ్స్ పూర్తి అయ్యాయి మూడవ అంశ గా గుర్రపు కళాకారు డొకరు రింగ్‌లోకి ప్రవేశిస్తున్న సమయంలోనే హఠాత్కారం పటాధ్వని వెనుక వైపునుండి వినవచ్చింది. వెంటనే వైపుల నుండి కలకలం చెలరేగింది

లిప్తపాటులో గ్యాలరీ కూలిపోయిన పరిస్థితి

ముందు వరసలలో ని ప్రేక్షకులు ఎదురుగా కలయ జూశారు. అర్థ వంద్రాకారంలో స్టేడియం లోపలి వైపున కట్టూరా నిర్మించిన వెదుళ్ళ గ్యాలరీ లిప్తపాటులో పేక మేడవలె కూలిపోయింది. జరిగింది మిటో తెలియక ముందు గ్రామ్యాఫోను చెంతారు అమరు తణమే అక్కడి దీపాలు ఆరిపోయాయి

నిర్వాహకుల అయోమయస్థితి

పోలీసుశాఖ సమాచారశాఖ నిర్వాహకుల కళాకారుల ద్వారం వద్ద నించునిఉన్నారు దీపాలు ఆరిపోయిన వెంటనే మైకోఫోన్ మందు: "ప్రేక్షకులు కదలవద్దు నిశ్శబ్దంగా ఎవరి స్థాన లలో వారు కూర్చోండి వెనక కూలిపోయిన గ్యాలరీలు ప్రేక్షకులకు తిరిగి ఏర్పాటు చేయబడతాయి" అనే ప్రకటన చేసారు. ఇంతలో దీపాలు వెలిగాయి

ప్రేక్షకుల నిశ్చేష్టత

జరిగిన ఘోరప్రమాదానికి ప్రేక్షకులు నిశ్చేష్టులై కొయ్యబారిపోయారు కుమ్మలాటకు కూడా ఆలోచన తోచక ఎక్కడివారక్కడనే శిలాప్రతిమలవలె కదలలేక మెదలలేక ఉండిపోయారు.

అలా మూడు నిముషాలు గడిచాయి.

ప్రదర్శనం అపివేసినట్టు ఎట్టకేలకు ప్రకటన

మైకోఫోన్ నుండి మరో ప్రకటన వెలువడింది. ప్రదర్శనం ఆపివేయబడినదనీ, దిగువ తరగతి ప్రేక్షకులు కగ్రుశిక్షణతో, జాగ్రత్త పడకుండా బైటికి వెళ్ళిపోవలసినదనీ. ఆ విధంగా వెళ్ళిపోతే కూలిపోయిన గ్యాలరీలో చిక్కుపడిన క్షతగాత్రులకు సహాయం చేయడానికి సిబ్బంది వస్తుందని ఆ ప్రకటన తెలిపింది

తగినంత సంఖ్యలో పోలీసు సిబ్బందిసన్నద్ధంగాలేని పరిస్థితి

అంత జనసమ్మర్దంలోను పోలీసుల సంఖ్య అంతగా కాన రాలేదు ఏమి జేయాలో, ఎటు వెళ్ళాలో ప్రేక్షకులకు చెప్పేవారు కూడా లేకపోయారు కళాకారుల ద్వారంనుండి కూడా ప్రేక్షకులను బయటికి వెళ్ళనిచ్చారు.

చీకటిలో పడివున్నక్షతగాత్రులు

అప్పటికప్పుడే ఆ ద్వారంవద్ద చీకటిలో సుమారు పదిమంది క్షతగాత్రులు నేలపై పరుండబెట్టి ఉండటం కనిపించింది. అక్కడి దీపాలు ఆరిపోయాయి. సోవియట్ కళాకారుల పాసుగ్రి చిందరవందరగా ఆ ప్రక్కనే పడిఉన్నది. ప్రేక్షకులు త్రొక్కిసలాట లేకుండానే బయటికి వెళ్ళిపోయారు.

బీభత్స దృశ్యం

కూలిపోయిన అర్థతరాత్రికారపు గ్యాలరీ ప్రాంతంలో దీపాలు అంతగా లేనందున అక్కడ ఏమిజరిగిందీ స్పష్టంగా కనపడలేదు. మూలుగులు, ఆక్రందనలు వినిపించాయి. పిల్లలు కనపడని తల్లులు బిగ్గరగా దుఃఖిస్తూ, అటూ ఇటూ తిరుగుతూ, తమ పిల్లలను కాపాడవలసిందని కనిపించిన పరిచారినీఅభ్యర్థించారు. అప్పటికప్పుడు మిన్నగా తలులూ, పిల్లలు ఎడబాటై, ఒకరిపొకరు వెతుక్కోవడంలో ఆ రోదనలు, అరుపులు కేకలు చూచేవారికి దైన్యంగా కనిపించాయి.

గాయపడిన పిల్లలను తలిదండ్రులు బుజాన వేసుకొని వెళ్ళిన విషాద దృశ్యం

ఆ పాదకర సంఘటనకుండి తెప్పరిల్లి పోలీసు ఫోటోమనుల్ స్టేడియం నుండి మొదట జాహిమా హైట్ వంటి చీలల

(మిగతా తక్క పేజీలో)

విశ్రాంతికారీ కార్మికులు వేయిమంది 12 గంటల నిరాహార దీక్ష

పూనా, ఫిబ్రవరి, 16 (పి. టి. ఐ)
ప్రత్యేక్షణల అవార్డుపై చేసిన అప్పీలుకు యాజమాన్యం ఉపసంహరించుకోవాలనే తమ కోర్కెను ఈరోజు కార్మిక మంత్రి ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహిస్తున్న హిందుస్థాన్ ఆంటిబయోటిక్స్ ఫ్యాక్టరీ కార్మికులు సుమారు 1200 మంది నేడు 12గంటల పాటు నిరాహార దీక్ష జరిపారు.

ఈ నిరాహార దీక్షలో 150 మంది స్త్రీలుకూడా పాల్గొన్నారు

కార్మికుల కరువుభత్యం, వేతనాల స్కేళ్ళు, పని స్థితిగతులకు సంబంధించి గత వసంతకాలంలో ట్రిబ్యునల్ అవార్డు ఇచ్చింది.

సామూహికంగా జరుపుకున్నఈనిరాహార దీక్షలో హిందుస్థాన్ ఆంటిబయాటిక్స్ మజ్దూర్ సంఘాధ్యక్షుడు శ్రీ కె. ఎన్. ఫడెలా, ఉపాధ్యక్షులు శ్రీయుతులు ఆర్. వి శర్మ, వి టి శర్మ, టి. శర్మముఖ్ ఉపన్యాసాలిచ్చారు.

డాన్ కమిషన్ విచారణ ఈ నెల 24కు వాయిదా

న్యూఢిల్లి ఫిబ్రవరి 16 (యు. ఎన్. ఐ)
పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ పై దాన్ కమిషన్ విచారణ ఈ నెల 24వ తేదీకి వాయిదా పడినది.

2కోట్ల మేరకు కరువు భత్యం హెచ్చింపునకు ప్రభుత్వం సుముఖత

జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు తెలిపిన సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (ఏ. ఎస్. యస్)
యస్. జీ వోలకు అదనపు కరువు భత్యం చెల్లింపు కింద ఒక కోటి రూపాయల మేరకు వ్యయ పరచడానికి ప్రభుత్వం అంగీకరించవచ్చునన్న అభిప్రాయాన్ని జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వ ప్రతినిధులు స్పష్టపరచినట్టు తెలుస్తున్నది.

ఈ సమావేశానికి చీఫ్ సెక్రటరీ శ్రీ యం ఏ పాయ్ అధ్యక్షత వహించారు

వ్యయం కోటి 75 లక్షలు. ఎక్కువ కెక్కువ 2 కోట్లకు మించరాదని ప్రభుత్వ ప్రతినిధులన్నారు

వ్యాఖ్యాసాల పరిశీలనానంతరం నివేదిక ఫిబ్రవరి 21న విడుదల చేస్తారని అతరువాత యస్ జీ వోలు వాలుగవ తరగతి ఉద్యోగులు గైకొనవలసిన చర్యలను గురించి పరిశీలించడం జరుగుతుందని అయన అన్నారు

వేతనవర్గాల వ్యాఖ్యానాలతో నిమిత్త లేకుండా కరువుభత్యం హెచ్చింపు అందరికీ ఒకే విధంగా ఉండాలన్న ఉద్యోగుల అభ్యర్థనను అయన స్పష్టీకరించారు

సెక్రటేరియట్ ఉద్యోగులు, సెక్రటేరియట్ యేతర ఉద్యోగుల మధ్యగల వ్యాఖ్యానాలను తొలగింపు సమస్యపై గట్టిగా వాదించినట్టు అయన తెలియజేశారు. వ్యాఖ్యానాలను తొలగించినట్లయితే లోగడ ఎన్నడూ జరగనటువంటి ఉద్యమాన్ని ప్రారంభించవలసిన కూడా అయన హెచ్చరించారు

అలా యాభై వేల యస్ జీ వోలు 40 వేల మంది వాలుగవ తరగతి ఉద్యోగులు కలిసికట్టుగా చర్య ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారని కూడా అయన ప్రకటించారు.

బీహార్ కాంగ్రెస్ నాయకులతో ఘోష్ చర్చలు

పాట్నా, ఫిబ్రవరి 16 పి. టి. ఐ.
బీహార్ లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు జరిపించడానికి నియుక్తులైన శ్రీ అతుల్యఘోష్ ఇక్కడ పార్టీ నాయకులను కలుసుకొని ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగే అవకాశాలపై చర్చలు సాగించారు

ప్రాథమిక, జిల్లా ప్రదేశ్ సంఘాలకు సర్వాభిప్రాయంతో పేర్లను ప్రతిపాదించాలని, అయన జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు

మొత్తం 18 జిల్లాలలో అధిక సంఖ్యాక జిల్లాలు ఏకాభిప్రాయంతో ఒక పట్టికను అందజేసినట్లయితే తక్కిన జిల్లాలకు కూడా అడ్‌హాక్ కమిటీలు ఏర్పాటు చేయగలనని అయన తెలిపారు

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కోశాధికారి శ్రీ బి కటారీను పార్టీ రిటర్నింగ్ అధికారుగా నియమించినట్టు కూడా అయన ప్రకటించారు.

రాజీనామాకు చాకో సంసిద్ధత

ట్రివేండ్రం, ఫిబ్రవరి 16 (పి టి ఐ)
కేరళ మంత్రివర్గం నందు రాజీనామా చేయడానికి లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో శ్రీ పి టి చాకో నేటి రాత్రి సంసిద్ధత ప్రకటించినట్టు తెలుస్తున్నది

తమపై కొన్ని అరోపణలు రేపు గత గురువారం నాడు ప్రకటన చేసిన అవిశ్వాస తీర్మాన మంత్రిలో తమకు విశ్వాసం పోయినట్టు ముఖ్యమంత్రి శ్రీ శంకర్ ప్రకటన మీదట శ్రీ చాకో పై విధంగా తమ సంసిద్ధత ప్రకటించారు.

ఈ సమావేశం రాత్రుగు గంటలపాటు జరిగినప్పటికీ చాకో రాజీనామాపై ఎట్టి నిర్ణయం గైకొనలేదు

లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం రేపు పొయంత్రం 7 గంటలకు ఇక్కడ జరగనున్నది ఈ సమావేశంలో దీనిపై ఒక నిర్ణయం గైకొనవచ్చని భావిస్తున్నారు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అనుమతి పొందిన అవిశ్వాస తీర్మాన రాజీనామాలా భవంగా సమర్పించగలనని శ్రీ చాకో అన్నట్టు తెలుస్తున్నది

కంకిపాడు ఉపఎన్నిక

60 శాతం వోట్ల పోలింగ్

విజయవాడ, ఫిబ్రవరి 16 పి టి ఐ
కంకిపాడు అసెంబ్లీ నియోజకవర్గం ఉపఎన్నిక సందర్భంగా నేడు జరిగిన పోలింగ్‌లో సుమారు 60 శాతం వోటు పోలైనట్టు అంచనా వేయడం జరిగింది ఈ నియోజక వర్గంలో మొత్తం వోటర్ల సంఖ్య 60 వేలు.

స్వతంత్రుడు పనుల శాలం కావడంతో మధ్యాహ్నం వరకు పోలింగ్ మందకొడిగా సాగింది నేడు మధ్యాహ్నానికి 25 నుండి 30 శాతం వరకు మాత్రమే వోటరు వోటు చేసారు

పెక్కు పోలింగ్ కేంద్రాలవద్ద మహిళలే అత్యధిక సంఖ్యలో కనిపించారు

గత ఎన్నికలలో అసెంబ్లీ ఎన్నికైన శ్రీ చెన్నుపాటి రామకోటయ్య మృతి వల్ల ఉపఎన్నిక జరగవలసిన అవసరత ఏర్పడింది

ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ మైనేని లక్ష్మణస్వామి మధ్యనే ప్రధానంగా పోటీ జరిగిందని చెప్పవచ్చు. ఇండిపెండెంట్ అభ్యర్థి ఒకరుకూడా పోటీకి నిలబడారు.

'కాశ్మీర్ సమస్యను తిరగతోడ అవకాశం కల్పించడమే'

భద్రతామండలిలో ఏకాభిప్రాయ సాధన కృషిపై మీనన్ వ్యాఖ్య

బొంబాయి ఫిబ్రవరి 16 (యు ఎన్. ఐ)
భద్రతా మండలిలో కాశ్మీర్ సమస్య పై చర్చను ప్రస్తుతానికి ముగించడానికి వీలుగా అందరికీ ఆమోదయోగ్యమైన మార్గాన్ని రూపొందించడానికి జరుగుతున్న కృషి పాకిస్తాన్ చర్య తప్ప మరొకటి కాదని శ్రీ వి. కె కృష్ణమీనన్ నేడు ఇక్కడ ప్రకటించారు

భారతదేశాన్ని అప్రతిష్ఠపాలుచేయడానికి వీలుగా కాశ్మీర్ సమస్యను మరోసారి భద్రతామండలిలో ప్రస్తావించే అవకాశాన్ని కాపాడుకోవే నిమిత్తం పాకిస్తాన్ తలపెట్టిన చర్యకు ఈ ఏకాభిప్రాయ సాధనకృషి ఏమాత్రం తీసిపోదని మిట్టు చేసేవారు ఘాతకు ఏర్పాటు చేసిన పథకంలో ప్రవంగిస్తూ అయన అన్నారు.

భద్రతా మండలి సభ్యుల మధ్య ఏకాభిప్రాయం ఉన్నప్పుడే యావన్మందికీ ఆమోదయోగ్యమైన మార్గాన్ని రూపొందించే అవకాశం ఉంటుందని అయనఅన్నారు.

సమ్మె విరమణకు గ్రామోద్యోగుల సంఘం నిర్ణయం

అందరినీ తిరిగి పనిలోకి చేర్చుకోవలసిందిగా కలెక్టర్లకు ప్రభుత్వ ఆదేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 16

ఆంధ్ర రాష్ట్ర గ్రామాధికారుల సంఘ కార్యవర్గం నిన్నరాత్రి ఇక్కడ సమావేశమై గ్రామాధికారులు ప్రస్తుత కొనసాగిస్తున్న ఆందోళనను విరమించాలని నిర్ణయించింది.

కార్యవర్గ నిర్ణయాన్ని తంతి ద్వారా జిల్లాలన్నిటికి తెలియజేసింది

నిన్న రెవెన్యూ మంత్రి రామచంద్రారెడ్డితోను, ఇతర అధికారులతోను గ్రామాధికారుల కోర్కెలగురించి సంభాషణలు జరిపిన తరువాత కార్యవర్గం ఈ నిర్ణయానికి వచ్చింది. ఈ నెల 7వ తేదీన ఆరంభమైన ఈ ఆందోళనలో దాదాపు 1600 గ్రామాధికారులు, ఇతర ఉద్యోగులు తమ దస్తూరులను రెవెన్యూ అధికారులకు అప్పగించి ప్రత్యక్ష చర్యకు పూనుకున్నారు.

కార్యవర్గసభ్యులు నేటి ఉదయం ముఖ్యమంత్రినికూడా కలుసుకున్నారు. శ్రీ కాట్టం శ్రీరామమూర్తికూడా వారితో పాటు ఈ సంభాషణలలో పాల్గొన్నారు.

ఈ చర్చల సందర్భంలో ఈ క్రింది హామీలను గ్రామాధికారులకు ఇచ్చారు

గ్రామాధికారుల వారసత్వ పద్ధతి రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన అనంతరం కాళ్ళాలికరంగా నియమించబడిన ఉద్యోగులను వర్గీకరించు ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు

ఈ వారసత్వ పద్ధతి గురించి, గ్రామ పరిపాలనావ్యవస్థ స్వరూపం గురించి తుది నిర్ణయంజరిగేవరకూ ఈ పద్ధతిని తొలగించరు

రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు లేక కలెక్టరు గ్రామాధికారుల సంఘ ప్రతినిధులతో కలసి స్టాఫ్ కౌన్సిళ్ళను ప్రభుత్వం ఏర్పరుస్తుంది ఈ కౌన్సిల్ పరిధిలో రెండు లేక మూడు పార్లు సమావేశమై గ్రామాధికారుల ఇబ్బందులు గురించి, సమస్యల గురించి పరిశీలన జరుపుతుంది ప్రభుత్వ తర్కకు గురైన గ్రామాధికారికి అయినా ఈ కౌన్సిల్ కు అప్పీలు చేసుకోవచ్చు

మాజీ జమీందారీ ప్రాంతాల గ్రామాధికారుల వేతనాలలో కాళ్ళాలిక హెచ్చింపులను ప్రభుత్వం చేస్తుంది.

సంఘాధ్యక్షుడు శ్రీ కె విరభద్రరావు 'ఆంధ్రభూమి' ప్రతినిధితో మాట్లాడుతూ సంఘం విలువుపడకుండా ఉద్యమం లో పాల్గొన్న 16 వేల గ్రామాధికారులకు అభినందించారు.

విశాఖపట్టణం, తూర్పుగోదావరిజిల్లాలలో తమ ఉద్యమం మూటికి మారుపాట్లు విజయవంతమైనదనీ ఇతర జిల్లాలలోకూడా గ్రామాధికారులు ఉద్యమంలో పాల్గొన్నారనీ అయన చెప్పారు.

ఈ ఉద్యమం శాంతియుతంగా కొనసాగి ప్రభుత్వంచేత తమప్రభావాన్ని గైకొనే దీర్ఘకాలంలో తోడ్పడిన ముఖ్యమంత్రి రెవెన్యూ మంత్రి తదితరులకు కాళ్ళాలికారు అలాగే శ్రీ విరభద్రరావు కృతజ్ఞత తెలిపారు.

ఈ ఉద్యమాన్ని విరమించి పనిచేయవలసిందిగా గ్రామాధికారులవంగూనికి మధ్య సౌహార్దపూర్వకమైన వాతావరణం నెలకొనడానికి ప్రధాన పాత్ర వహించిన శ్రీ కాట్టం శ్రీ రామమూర్తి కూడా ముఖ్యమంత్రి, రెవెన్యూమంత్రి, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ ప్రకటన

కాళ్ళ ప్రభుత్వం నేడొక ప్రకటన విడుదల చేస్తూ గ్రామాధికారుల ఇబ్బందులను, కొన్నింటిని ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని ఈ ఇబ్బందులు చాలా వరకూ స్థానిక మైనవి. వ్యక్తిగత మైన కొన్నిటి విషయంలో కక్షపూరితంగా పరిష్కరించేటందుకు తగు వ్యవస్థను డిపార్ట్‌మెంటల్ కౌన్సిళ్ళ యాపిలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాధికారులకు ఎప్పటికప్పుడు పెదిరింపులు, హెచ్చరికలు చేస్తున్నారనీ, వారి ఇబ్బందులను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించినప్పటికీ ఇలా పనిమ్మెలకు పూనుకొనటం ప్రభుత్వం సమాత్రం సహించదలచలేదని ప్రభుత్వంలో ప్రభుత్వం పేర్కొన్నది.

ప్రస్తుతం సమ్మెనువిరమించుకొన్నందుకు కూడా ప్రభుత్వం సంతృప్తి ప్రకటించింది.

సంఘాధ్యక్షుని ప్రకటన

శ్రీ విరభద్రరావు ఒక ప్రకటనలోనూ గ్రామాధికారులు ఎవరినీ పనిలో పెట్టుకోకుండా ప్రభుత్వం తొలగించదని, భవిష్యత్తులో గ్రామ పరిపాలనా వ్యవస్థ సమర్థవంతంగా ఉండవలసినదిగా నిర్ణయించేముందు కూడా గ్రామాధికారుల సంఘంతో సంప్రదించాలని ప్రభుత్వం నమ్మకం కలిగించిందనీ అయన చెప్పారు. ఈ విషయమై ఇంకా తుది నిర్ణయానికి త్వరలో సమావేశమవుతామని అయన అన్నారు.

లారీ జీలంనదిలోపడి 40 మంది పిల్లల మృతి

కరాచి, ఫిబ్రవరి 16 (ఎ.పి)
తూర్పు ఉత్తరభాగంలో పాల్గొనేందుకు వెళుతున్న 40 మంది పిల్లలు నిన్న లారీలో వెడుతుండగా, రావల్పిండి సమీపంగా ఆ లారీ జీలమ్‌నదిలో పడిపోయినదుర్ఘటనలో ఆ పిల్లలందరు నదిలోపడి మరణించారు.

తంతి తపాలాశాఖలో మరిపెక్కు తరగతుల సిబ్బందికి ఓవర్‌టైమ్ అలవెన్స్

మరో లక్షమందికిలాభదాయకంగా వచ్చేనెలనుండి నూతన నిబంధనలు అమలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (పి టి ఐ)
తంతి,తపాలా శాఖలోని మరి పెక్కు తరహాలకు చెందిన ఉద్యోగులకు కూడా ఓవర్‌టైమ్ అలవెన్స్‌ను వర్తింపచేస్తూ కొత్త పథకాన్ని రూపొందించారు.

ఈ పథకం వచ్చేనెల ఒకటవ తేదీనుండి అమలులోకి వస్తుంది. తపాలా ఆఫీసులలోని సిబ్బందికీ, ఇంజనీరింగ్ విభాగంలోని పబ్లిక్ వర్క్స్ లైన్ మెన్ మొదలైనవారికి గెజిటెడ్ అధికారులు కాని పర్యవేక్షణ సిబ్బందికీ, అడ్మినిస్ట్రేటివ్, డివిజనల్ ఆఫీసులలోని సిబ్బంది తదితరులకూ కూడా ఈ పథకంవల్ల ఓవర్ టైమ్ అలవెన్స్ చెల్లిస్తారు. ఇంతవరకూ ఈ తరహా ఉద్యోగులకు ఈ అలవెన్స్ ఇవ్వడంలేదు

కొత్త నిబంధనలను ప్రవేశపెట్టడం ఫలితంగా తంతి, తపాలాశాఖలోని లక్షమంది ఉద్యోగులకు పైగా ఓవర్ టైమ్ అలవెన్సు పొందే అర్హత లభిస్తుంది

అదిశాఖాలలోనూ జారంలో ఉదే పెలవు దినాలలోను, పెలవులలోనూ పనిచేసే ఉద్యోగులకు ఎక్కువ రేటుపై ఈ అలవెన్సు లభిస్తుంది.

పెలవు రోజులలో పనిచేసి నందు పోస్టుమన్‌కు చెల్లించ వలసిన అలవెన్సు రూపాయి నుండి రెండు రూపాయలకు పెరుగుతుంది

మూడవ నిబంధన ప్రకారం వెలలో ఒక ఉద్యోగి ఓవర్ టైమ్ మామూలుగా 70 గంటలకు మించరాదు

ఈ మూడవ నిబంధన అమలు వల్ల సవత్సరానికి దాదాపు 60 లక్షల రూపాయలు అదనంగా వ్యయం కాగలదని అంచనా వేసారు.

కలకత్తాలో నిషేధాజ్ఞలు ధిక్కరించిన ఇద్దరి అరెస్టు

కలకత్తా, ఫిబ్రవరి 16 (యు ఎన్ ఐ)
పథకాలు, సమావేశాలను నిషేధిస్తూ ప్రభుత్వం విధించిన 144వ సెక్షన్ ఉత్తర్వులను ధిక్కరించినందుకు ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసారు

రివల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు ప్రభుత్వ నిషేధాజ్ఞలను ధిక్కరించి నేటి ఉదయం కలకత్తాలో రాజా మిలోధ్ మల్లిక్ స్క్వేర్‌లో ప్రసంగిస్తుండగా పోలీసులు అరెస్టు చేసారు రెండవ వ్యక్తి కనిపించకుండా కలకత్తా ప్రాంతంలో అరెస్టు చేసారు

పశ్చిమ జర్మనీ సోషల్ డెమాక్రాట్స్ ఛైర్మన్‌గా బ్రాట్ ఎన్నిక

బ్రాడ్‌గాడెస్బర్గ్, ఫిబ్రవరి 16 (ఎ పి)
ప్రతిపక్షమైన పశ్చిమ జర్మనీ సోషల్ డెమాక్రాటిక్ పార్టీ ఛైర్మన్‌గా విల్లీ బ్రాండ్ పేరు విల్లీ బ్రాట్ నేడు ఎన్నికయారు.

సైప్రస్‌లో క్లిష్టపరిస్థితిపై సత్వరమే భద్రతా మండలి పరిశీలనకు బ్రిటన్ విజ్ఞప్తి

తక్షణమే సమావేశం ఏర్పాటుకు మకారియోస్ ప్రభుత్వ అభ్యర్థన

లండన్, ఫిబ్రవరి 16 (రాయిటర్)
సైప్రస్‌లో "భద్రతకు భంగంకలిగిన పరిస్థితి నెలకొనడం వలనకాని, ఉత్పన్నమైన పరిస్థితులపై పరిశీలన జరిపే నిమిత్తం సత్వరమే భద్రతా మండలి సమావేశాన్ని ఏర్పాటుచేయాలని కోరినట్టు బ్రిటన్ నిన్న ప్రకటించింది.

బ్రిటన్ జారీచేసిన లేఖను భద్రతా మండలి అధ్యక్షుడు సెనార్ జార్జ్ పెర్నార్ట్‌కు సమితిలోని బ్రిటిష్ శాశ్వత ప్రతినిధి పాట్రిక్ డీన్ నిన్న అందజేసినట్టు బ్రిటిష్ విదేశాంగ శాఖ నిన్న ప్రకటించింది.

సైప్రస్ ప్రభుత్వహక్కులుబాధ్యతలనూ, ఇరజాతుల హక్కులనూ పరిరక్షించడానికి భద్రతామండలి సముచిత చర్యలు గైకొనాలని బ్రిటన్ విజ్ఞప్తి చేసింది.

సైప్రస్ రక్షణకై ఆదేశ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒడంబడిక ప్రకారం విదేశీయుల తన బాధ్యతలు నిర్వహించేట్లు చూడాలని కూడా భద్రతామండలికి ఈ లేఖలో బ్రిటన్ విజ్ఞప్తి చేసింది

బ్రిటిష్ విదేశాంగ మంత్రి బట్లర్ తోటి కామన్వెల్త్ శాఖ మంత్రి శాస్త్రితోటి తదితర అధికారులతో అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి జార్జిబాల్ చర్చలు జరిపిన అనంతరం విదేశాంగశాఖ ప్రకటన వెలువడింది.

సైప్రస్‌లో పరిస్థితిమరింత విషమిస్తే తప్ప రేపు (సోమవారం) భద్రతా మండలి సమావేశం కాబోదని అధ్యక్షస్థానంలోని ఇథియోపియా అభిప్రాయపడ్డారు

సైప్రస్ వ్యవహారంలో రష్యా జోక్యంచేసుకోవచ్చునన్న భయంతోనే సమావేశం ఉన్న కారణంగా ఈ సమస్యను భద్రతామండలికి నివేదించటం ఇంతవరకూ అమెరికా, బ్రిటన్‌లకు ఇష్టంలేకపోయింది.

అమెరికా సమర్థన

సైప్రస్‌పై భద్రతామండలి పరిశీలన జరపాలనే బ్రిటన్ విజ్ఞప్తిని అమెరికా బలపరుస్తుందని వాషింగ్టన్‌లో విదేశాంగశాఖ ప్రకటించింది

సైప్రస్ అభ్యర్థన

భద్రతా మండలి వెంటనే సమావేశం కావాలనిసైప్రస్ కూడాఅభ్యర్థించింది సైప్రస్ అధ్యక్షుడుమకారియోస్ తెలిపారు సైప్రస్‌లో మాట్లాడివిలువంతరంసమితిలోని ఆ దేశ ప్రతినిధి వర్గశాఖకుడు తెలిపారు

టర్కీ సేనల మంచలవాకరణంగా భద్రతామండలి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని అభ్యర్థించినట్టు అయన వివరించారు

వెంటనే సమావేశాన్ని ఏర్పాటు చేయాలనే సైప్రస్ అభ్యర్థన విఫలమైనట్టు ఎ.పి విలేకరి ప్రాస్తున్నారు.

గ్రీస్ టర్కీలకు ఉథాంట్ విజ్ఞప్తి

పరిస్థితి మరింత విషమ పరిచే ఇతర రక్షణచర్యలకు దారితీసే చర్యలకు పాల్పడవద్దని గ్రీస్, టర్కీ దేశాలకు ఉథాంట్ విజ్ఞప్తి చేసినట్టు ఐక్యరాజ్యసమితి నుండి రాయిటర్ విలేకరి ప్రాస్తున్నారు.

సైప్రస్‌లోని గ్రీక్ టర్కీ జాతుల నాయకులకు కూడా అయన విజ్ఞప్తి చేశారు సైప్రస్ సమస్య పరిష్కారానికి తమ వంతుకుడి వినియోగ పరచవలసినదిగా ఉథాంట్ గ్రీస్ అభ్యర్థించలేదని ఐక్యరాజ్య సమితిలోని గ్రీక్ ప్రతినిధి అన్నారు.

రాసిడిస్ ఈ విధంగా అభ్యర్థించారు.

భద్రతామండలి సభ్యులు పరస్పరం సమాలోచన చేయడం జరగాలి.

తంతి తపాలా శాఖలోని మరి పెక్కు తరహాలకు చెందిన ఉద్యోగులకు కూడా ఓవర్ టైమ్ అలవెన్స్‌ను వర్తింపచేస్తూ కొత్త పథకాన్ని రూపొందించారు.

ప్రాచీన కాలంలో టిబెట్

భారత భూభాగమే

1954లో టిబెట్ ప్రాంత ప్రతిపత్తి విషయమై భారత, చైనా దేశాలకు ఒప్పందంజరిగి దానిప్రకారం ఆ భూభాగంపై చైనా ఆధిపత్యం వహించేందుకు ఇండియా ఆమోదించింది ఈ ఆమోదానికి పర్యవసానంగా ముందు ముందు ఉభయ దేశాలకూ పడుమ సరుహద్దుల వద్ద ప్రమాదమున్నదని దేశంలోని కొన్ని రాజకీయవర్గాలు ఆవాడే పనిగట్టాయి. బ్రిటిష్‌వారు రాజ్యాంగ చతురులు కావటంవల్ల భారతదేశాన్ని తాము పాలించినంతకాలం టిబెట్ పై చైనా ఆధిపత్యానికి సమ్మతించ అవకాశం యీయలేదు. ఈ రెండు దేశాలకూ పడుమ సరిహద్దు ఉండటమన్న ప్రశ్నే కలగలేదు.

కాని యీనాడు గట్టిచిక్కు వచ్చి పడ్డది. టిబెట్ చైనాలో భాగమైంది. ఆ చైనా చేత కరుకుకరుకుగా ముందుకు చొచ్చుకొనివస్తూ హిమగిరి శ్రేణులపై అధికారం ప్రదర్శిస్తూనేఉంది ఈ సందర్భంలో చరిత్ర పుటలను ఒక్కసారి తిరగవేసి చూడడం అవసరం.

అతిశయమైన భారతదేశ చరిత్రలో గౌతమబుద్ధ, వర్ధమాన మహావీరుల కాలంనుంచి మాత్రమే అభివృద్ధి అయినదని తలుస్తున్నారు. ఆ పద్ధతి పలుమట్టి వేటి టిబెట్ ప్రాంతమే కాటి స్వర్గమని బుజువవుతుంది. మహాభారతేతిహాసంలో దీనికి తగినంత ఆధారం ఉంది.

"త్రివిష్టపం"

టిబెట్ అన్న మాట 'త్రివిష్టపం' అన్న సంస్కృత పదంనుంచి వచ్చింది ఆ పదానికి స్వర్గం అని అర్థం. మహాభారతేతిహాసంలో యుధిష్ఠిరుడు రాజసూయం జరిపినప్పుడు పలుగురు తమ్ములనూ దేశం పలుమూలలకూ దిగ్విజయ యాత్రకు పంపినాడు. వారిలో అర్జునుడు ఉత్తర దేశాలకు వెళ్లాడు అతని విజయయాత్ర [illegible] సందర్భంలో భారత దేశపు [illegible] వెళ్లగానే దేవతలకు [illegible] ఆతనికి ఎదురువచ్చి [illegible] కానుకలు సమర్పిస్తామని భాషతంలో ఉంది.

ఈ ప్రదేశాన్ని జాటి మానవులు ముందుకుసాగే ఆకారంలేదు. ఐనప్పటికీ మీ రాజసూయ యాగానికి మేము అటంకం కలిగించదలుచుకోలేదు. ఈ భూభాగంపై మీ రాజకీయాధికారాన్ని స్థిరపరిస్తూ యీ కానుకలు సమర్పించుకుంటున్నాం".

మహాభారతాన్నిబట్టి యీ ప్రాంతానికి దేవకురు అని పేరు అంటే దేవకురు, త్రివిష్టం అన్నవి రెండూ పర్యాయ పదాలు అన్నమాట.

రాజసూయయాగానంతరంపాండవులు భారతంలో రాజ్యం కోల్పోయి పన్నెండు సంవత్సరాలు అరణ్యవాసం చేసేందుకు ఉత్తర ప్రాంతానికి వెళ్లారు అక్కడ ద్వైతవనంలో కృష్ణద్వైపాయనుడనే వ్యాసభగవానుడు వారిని పరామర్శించేందుకు వచ్చాడు. ఆయన వలహామేమ అనుసరించి అర్జునుడు, యుద్ధతంత్రంలో అధిక నైపుణ్యం గడించేందుకు స్వర్గానికి వెళుతుటనే ఉద్దేశంతో కైలాస పర్వతము వైపు పయనించాడు. తీవ్ర తపశ్చర్య నిమిత్తం మార్గంలో గంధమాదన పర్వతాన్ని కూడా అధిగమించాడు./ ఈ ప్రదేశమే నాటి నేడు టిబెట్‌గా వ్యవహరింపబడుతున్న ప్రాంతంలోనిదే

శకుంతల. దుష్యంతుల కథ

మహాభారతంలోనే దీనికి సంబంధించిన కథ మరొకటి ఉంది. శకుంతల భర్త దుష్యంతమహారాజు ఇంద్రునికి సాయంచేసే నిమిత్తం స్వర్గానికి వెళాడు వెళ్లి తిరిగివస్తూ దారిలో హేమకూట పర్వతంపై నివసిస్తూ ఉన్న మహాముని కశ్యప మహామత అతిథుల దర్శనం కావించుకొన్నాడు ఆ ప్రాంతం నేటి కాశ్మీరుకు ఉత్తరాన ఉన్నది. అర్జునుని విద్యాభ్యాసం పూర్తి కాగానే యుధిష్ఠిరాది సోదరులూ, ద్రౌపది యావద్భారత యాత్రచేసే నిమిత్తము హిమాలయాలపైన పయనిస్తారు ఆ ప్రయాణంలో గంధమాదన పర్వతంపై నిలుచుని అర్జునుడు సోదరులను వెంబడించి ఇలా అంటాడు:-

సోదరులారా ఇక్కడికి పడమటి వైపున యక్ష నగరాలు ఉన్నాయి దక్షిణ ప్రాంతంలో కిన్నర, గంధర్వుల నగరాలు దర్శించగలం తూర్పువైపున దేవజాతులు ఉన్నాయి

ఈ పరణమబట్టి హిమాలయాలకు ఎగువప్రాంతాలకు నివసించేవారికి దేవతలనే వ్యవహారనామం ఉన్నట్టు గ్రహిస్తాము ఈనాటికి బిక్ వార్, ఘర్ వాల్ పర్వత పరిసరాల్లో ప్రాచీనజాతి "భోటస" అనే పేర్లతో ప్రాచీనజాతి ప్రజలు ఉన్నారు "భోటస" అనే పదం సంస్కృతంలోని "దేవకుల" అన్నపదం నుంచి ఉద్భవించి ఉండి అంటే దేవతలని అర్థం ఈ ఆధారాలమూలంగా టిబెట్ ప్రాంత భారతభూభాగంలోనిదే అని తెలుస్తున్నది

యుధిష్ఠురుని వర్ణనలు

అర్జునుడు స్వర్గంనుంచి తిరిగివచ్చినప్పుడు యుధిష్ఠిరుడు, గంధమాదన పర్వతానికి ఉత్తరపువైపు ప్రాంతంలో అతనికి ఎదురుగా వెళ్ళి తోడ్కొని వచ్చాడు ఆ ప్రాంతం నిస్సందేహంగా నేటి టిబెట్ అని చెప్పవచ్చు. ఇంద్రుని స్వర్గరాజ్యం గురించి యుధిష్ఠిరుడు చేసిన వర్ణనలను బట్టి ఆ రాజ్యం నేటి టిబెట్‌లోనిదే అనికూడా చెప్పవచ్చు

నహుషుడు యయాతి, దశరథుడు, దుష్యంతుడు మొదలయిన భారత ప్రభువులు యింద్రునకు అప్పుడప్పుడు సైనిక సహాయంచేసిన సందర్భాలు మన పౌరాణికత్వంలో బాలా చోట్ల కనిపిస్తాయి చాలినట్టి కొన్ని విషయాలు గ్రహించవచ్చు స్వర్గంలో జనసంఖ్య చాలాతక్కువ ఉండిఉండాలి మనుష్యుల్లో సమయిన సైనికశక్తి లోపించి ఉండాలి ఐనప్పటికీ త్రిశిష్ట పాధిపతియయిన ఇంద్రుడు యుద్ధతంత్రంలో కడుచేవ్రరి అయిఉండడం మాత్రం నిస్సందేహంగా అంగీకరించవచ్చు, ఆటువంటి వీరునికి సహాయం చేయడంకూడా భారత ప్రభువులకు గర్వకారణం అయిఉండవచ్చు

భారతీయుల రచనల పరిశీలించి ఇంద్రుడు సహాయంపొందినది ఒక రాజు నుంచి అని తెలుస్తున్నది. భారత యువరాజులు అందరూ కూడా అతనిచేతి క్రిందనే ఉండినట్లైతే అందరి వద్దనుంచీ సహాయంపొంది ఉండేవాడు. దీనినిబట్టి ఇంద్రుడు భారతీయ ప్రభువులకుసామంతుడుగా ఉండినట్టు గ్రహించవచ్చు.

పురాణాలలో "స్వర్గం"

పై ఆధారాలను అనుసరించి పురాణాలలో పేర్కొన్న స్వర్గం భారతీయ సంస్కృతిలో అవిభాజ్యమయినదని అంగీకరించవలసి ఉంది. శాశ్వత సైన్యశక్తిలేనందువల్ల కొద్దిశాంతంపాటు చైనా ఒత్తిడికి లోబడక తప్పలేదు సమయిపన్నటికి టిబెట్ ప్రాంతం స్వాతంత్ర్య ప్రతిపత్తిని అనుభవిస్తూనే వచ్చింది.

దురదృష్టవశాత్తూ 1954 సంవత్సరపు ఒప్పందంలో టిబెట్ రాజకీయ స్వాతంత్ర్యం పోగొట్టుకోడానికి భారతదేశం కారణమయినది. చేసిన పనికి ఇప్పుడు పరితపించవలసి వస్తున్నది. ప్రస్తుత పరిస్థితిలో టిబెట్టుకు స్వాతంత్ర్యం పాదించి పెట్టినవాడే భారతదేశం ఆదిచ్ఛిన్నమయిన శాంతిని అనుభవించగలదు.

ఈనెల 25 న నిజాం సుగర్ ఫ్యాక్టరీ రజతోత్సవాలు

హైదరాబాద్ ఫిబ్రవరి 15(ఏ ఎన్ ఎస్) ఈనెల 26వ జరిగే నిజాం సుగర్ ఫ్యాక్టరీ రజతోత్సవాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పాల్గొంటారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి 26వ తేదీ ఉదయం మక్కా నగర్‌కు వెళ్ళి 26న సగరాబాదికి తిరిగివస్తారు

ప్రణాళికలు సంఘాయతీ శాఖ శాఖల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి 24వ తేదీన మక్కా నగర్‌కు చేరుకుంటారు

రజతోత్సవాల సందర్భంలో, నిజాం సుగర్ ఫ్యాక్టరీ తరపున ఒక ప్రత్యేక సంచిక అచ్చు అగుచున్నది. సంచికలో పరిశ్రమ పుట్టుపూర్వోత్తరాలు వివిధ యాజమాన్యాలు [illegible] పబ్లిక్ రంగంలోను ఫ్యాక్టరీ పాదించిన ప్రగతి విశేషాలు ఉంటాయి

నిజాం సుగర్ ఫ్యాక్టరీకి ప్రస్తుతం మేనేజింగ్ డైరెక్టర్‌గావున్న శ్రీ నిరల్ రావు తమ పదవినుండి విరమించి కేంద్రప్రభుత్వ ఉద్యోగంలో ప్రవేశిస్తారు

తైరాన్ అఫిడవిట్లకు అర్జీదారులసమాధానాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 (పిటిఐ) పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ దాఖలు చేసిన 102 అఫిడవిట్లకు అర్జీదారుల తరపున 41 సమాధానాలు నేడు చాన్ కమిషన్‌కు దాఖలు చేయబడినాయి.

గత జూలై నెలలో పార్టీలోని ప్రతిపక్ష సభ్యులు శ్రీ కైరాన్‌పై ఆరోపణలను పొందుపరచిన విజ్ఞాపనను రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు అందజేశారు, ఆ విజ్ఞాపనపై శ్రీ ఎస్ ఆర్. చాన్ విచారణ జరుపుతున్నారు ఈ సమాధానాలు ఎనిమిది వందల పేజీలకు పైన ఉన్నాయి.

పంజాబ్ విధాన్ సభస్పీకరు శ్రీ ప్రబోధ్ చంద్ర కూడా తమ అఫిడవిట్‌ను ఈ కమిషన్‌కు అందజేశారు.

శ్రీ కైరాన్ ఒక అఫిడవిట్‌లో తనకు అన్యాయంచే నూనవలు కొన్ని చేసినందున వాటిని విపులీకరించే అవకాశ మివ్వాలని శ్రీ ప్రబోధ్‌చంద్ర ఇంతకు ముందు కమిషన్‌ను కోరారు

ఈ నెల 17వ తేదీనాడు ఈ కమిషన్ విచారణ కొనసాగిస్తుంది,

శ్రీ బి. కె. నెహ్రూకు వాణిజ్య మండలుల సమాఖ్య వీడ్కోలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15

వ్యాపారస్థులకు శ్రీ బి కె నెహ్రూ చేసిన సేవలను, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలులసమాఖ్య అధ్యక్షుడు శ్రీయస్. కె దత్తు విన్న ఇక్కడ ఏర్పాటుచేసిన విడ్కోలు ప్రశంసించారు

వజీర్ సుల్తాన్ పొగాకు కంపెనీ చైర్మన్ అయిన శ్రీ బి. కె నెహ్రూ వాణిజ్య మండలుల సమాఖ్య ఉపాధ్యక్ష పదవిని గత ఐదేళ్ళుగా నిర్వహించి నగరం మండి వెడుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఈ విందు జరిగింది శ్రీ బి. కె నెహ్రూ ఇండియా లో పొగాకు కంపెనీ డైరెక్టరు పదవిని స్వీకరించే నిమిత్తం కలకత్తా వెడుతున్నారు

శ్రీ బి.కె. నెహ్రూ, ధరలను అదుపులో పెట్టడంలోను, రక్షణ పన్నాహాల అభివృద్ధి కృషిలో వ్యాపారస్థులను సమీకరించడంలో ప్రశంసనీయంగా కృషి చేసారని శ్రీదత్తు జోహార్లు అర్పించారు

వజీర్ సుల్తాన్ కంపెనీ మాతవ చైర్మన్ శ్రీ యస్.పి. సేన్‌కు కూడా శ్రీ దత్తు స్వాగతం చెప్పారు.

శ్రీ బి.కె. నెహ్రూ ఉచిత రీతిన సమాధానం ఇచ్చారు.

సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ యస్. రామాచార్ సందర్భ సమర్పణ చేసారు

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ సంఘాలకు ఏకగ్రీవ ఎన్నికలు

ఆదిలాబాద్, ఫిబ్రవరి 15

ఆదిలాబాద్ జిల్లా నుండి పి సి సి. డి సి సీలకు పరుపరగా దిగువ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు

ఆదిలాబాద్ శ్రీ కె. ఆశన్న (పి.సి.సి) శ్రీ బోజిరెడ్డి (డి.సి.సి) లోధ్. శ్రీ పి. కటరమణ, శ్రీ అంబారావు నిర్మల్ శ్రీ వరసారెడ్డి, శ్రీ వరహరిరావు ముధోల్ శ్రీ గోవిందు గంగారెడ్డి, శ్రీ పటేల్ చెన్నూరు శ్రీ సి. మాధవరెడ్డి. శ్రీ కె సి. రమణయ్య లక్సెట్టిపేట, శ్రీ జి నారాయణరెడ్డి. శ్రీ అర్జునరావు సిర్‌పూర్ శ్రీ జి వంజీవరెడ్డి. శ్రీ వరసింహారెడ్డి ఆసిఫాబాద్-పి సి సి, శ్రీ పి సత్యనారాయణరావు శ్రీ కె. రమణారావు ఉభయులకు పోటీ జరిగింది: శ్రీ రమణారావు 4 ఓట్లు రాగా శ్రీ సత్యనారాయణరావుకు 61 ఓట్లు వచ్చాయి,

డి సి సి. కి మాత్రం శ్రీ డి పాపిరెడ్డి పోటీ లేకుండా ఎన్నికైనారు

మండల సంఘాలన్నిటికీ పోటీ లేకుండా ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి

చెన్నూరు శ్రీ యస్ రామన్న. బయపురం-శ్రీ యల్. రాజపాపిరెడ్డి మంచిర్యాల శ్రీ యస్ యల్. శాంత ఆసిఫాబాద్ శ్రీ యస్ బాలకిషన్ రావు గిన్నుదరి శ్రీ టి తిరుపతి ఏకగ్రీవంగా మండల కాంగ్రెసీ సంఘాల అధ్యక్షులుగా ఎన్నికైనారు

వ్యవసాయ విజ్ఞానం

క్రిమి సంహారక రసాయనికపదార్థాల వాడకంలో గైకొనవలసిన చర్యలు

"అతివృష్టి, అనావృష్టి" — అన్నవాడుకి అందరికీ తెలిసినదే. దాని భావం-పనుంటే పదలుకునారో ఎక్కువగా పుండరాదు అలా అని తగ్గమారాదు పరిమితంలో వుండాలి. ఈ మాత్రం పటలమీద దాడిచేసే క్రిమికీటకాలను నాశనంచేయడానికి వాడే మందుల విషయంలోనూ వర్తిస్తుంది. పర్యవసానంకు గ్రో తవద్దకులను. అవలంభిస్తున్న మన రైతు సోదరులు ఈ క్రిమి సంహారక మందులవిషయ లో గమనించ వలసిన జాగ్రత్తలన్నీ ఈ వ్యాసంలో మాత్రంగా వివరిస్తున్నాము.

1) ఉత్తచేతులతో మందుల్ని కలపరాదు:-

దాంపరకు క్రిమిసంహారక మందులన్నీ కూడా నీటిలోకలిపి ప్రయోగించవలసి వుంటాయి మరికొన్ని మందులను రైతులు తమకుతామే వివిధ పదార్థములు కలిపి తయారు చేయవలసి వుంటుంది. ఈ మందులన్నీకూడా క్రిమికీటకాలను చంపుతాయి. అంటే వీటిలో విషం వుంటుంది. కనుక వీటిని కలిపేటప్పుడు చేతులు వాడరాదు ఆవిధి తగుమైన పొడవుగల గరిటను గాని కర్రను గాని వాడాలి,

2, మందులు చిందరాదు; మందులు ఒక పాత్రలోనుండి ఇంకొకదానిలోకి పోస్తున్నప్పుడుగాని. కలుపుతున్నపుడు

వా. పాండురంగరావు

గాని, నేలమీద నేల మీద చిందిపడకుండా చూడాలి. అవసరమయితే ఒక గరాటు (ఫనెల్)ని వాడాలి.

3 ఎక్కువ ఒత్తిడి పనిరాదు; స్ప్రే పంపుతో మందును వంటమీద చల్లుతున్నపుడు కావలసినంత మాత్రమే నొక్కాలి ఎక్కువ ఒత్తిడివలన మందు ధారలోని బొట్లు మరిచిన్నవిగా పడతాయి అందుమూలంగా కీటకాలు చావకపోవచ్చును. మందు కొట్టడంలో ఒత్తిడిశక్తి తగ్గితే మందుబొట్లు పెద్దవిగా పడినంటే హానికలుగవచ్చును;అదీ గాక మందు వృధా అవుతుంది కనుక తగుమైన ఒత్తిడితో మందుచల్లండి.

(4) గాలికెదురుగా చల్లరాదు;— మందును గాలికెదురుగా చల్లితే మొహంమీద, దేహంమీద పడేప్రమాదం వుంది. గమక గాలి వాటంతో పాటు మందుచల్లాలి. జెడ్జాలులేని మంచిగొట్టంతోనే చల్లాలి.

5) మందు చల్లగానే తిండి పనికి రాదు:— పొలంలో మందుచల్లి, ఇంటికొచ్చిన వెంటనే భోజనానికి కూర్చోరాదు. అమాటకొస్తే వెంటనే ఏదీ త్రాగరాదు. బీడి సిగరెట్టు, చుట్ట కాల్చరాదు. మందుచల్లిన తర్వాత కాళ్ళు చేతులు బాగా నీళ్ళుపోసి సబ్బు రుద్దుకుని కడుక్కోవాలి ఆతర్వాతనే తినదగుమయినా త్రాగదగుమయినా పొగపీల్చదగుమయినా చేయాలి.

దాదాపరకు క్రిమిసంహారకమందులన్నీ కూడా నీటిలోకలిపి ప్రయోగించవలసి వుంటాయి మరికొన్ని మందులను రైతులు తమకు తామే వివిధ పదార్థములు కలిపి తయారుచేయవలసి వుంటుంది ఈ మందులన్నీకూడా క్రిమికీటకాలను చంపుతాయి అంటే వీటిలో విషంవుంటుంది కనుక వీటిని కలిపేటప్పుడు చేతులు వాడరాదు. ఆ పనికి తగుమైన పొడవుగలగరిటనుగాని కర్రను గాని వాడాలి.

6. మందుచల్లుతున్నప్పటి బట్టలు తర్వాత తొడగరాదు:—మందుచల్లి పొలంనుండి ఇంటికి వెళ్ళగానే ఆ బట్టలతోనే తిరగరాదు కాళ్ళు చేతులు కడుక్కుని స్నానముచేసో, వేరే బట్టలు ధరించండి

7. మందుచలుతున్నప్పుడు దగ్గరలో ఆహారపదార్థములుంచరాదు:—మందు చలుతున్నప్పుడు ఆ సమీపంలో ధాన్యం గాని, పండిన ఇతర పదార్థాలుగాని, పశువుల మేతకుపనికే గడ్డిలాటివిగాని వుంచరాదు ఎందుకంటే గాలివిసురుతు కొద్దిగా అయినా మందు వాటిలో కలిపిపోతే-అవి తినినవారికి అపాయం కలుగుతుంది. కనుక తిండివస్తువులు దూరంగా, గట్టిగా మూత పెట్టవలాలి.

8, మందులుంచిన పాత్రలను ఇంకదేనికీ వాడరాదు:—మందులతో వచ్చిన డబ్బాలనుగాని, సీసాలనుగాని. మందు కలిపిన పాత్రలనుగాని పనిఅయిపోయిన తర్వాత ఇంకదేనికీ వాడరాదు వాటిని వాళనం చేసిపారేయడం మంచిపని మందులు కలపడానికి మట్టిపాత్రలువాడి తర్వాత వాటిని బద్దలుకొట్టి పారవేయవచ్చును

9 ప్రమాదవశాత్తు మందుమింగితే - వెంటనే డాక్టరుకు కబురు పంపండి అయన వచ్చేలోగా - మందు మింగిన వ్యక్తికి ఒకగ్లాసెడు వెచ్చటి నీళ్ళుత్రాగించాడు ఉప్పు కలిపి తాగించాలి ఇలా చేస్తే పొరపాటున లోపలికి వెళ్ళిన మందు బాతుల (డోకుల) ద్వారా బయటికి వస్తుంది. డోకులో మందు లేకుండా వచ్చేవరకు వెచ్చటి ఉప్పనీరు ఇవ్వండి.

క్రిమి సంహారకమందులు వాడుతున్నప్పుడు ఈ జవసూచనలని మరవకండి!

(ఏ సి ఎ-ఆర్.)

సైనిక అశ్వాల ప్రదర్శనం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 16:

పదకొండవ సైనిక అశ్వ ప్రదర్శనం ఎర్రకోట మైదానంలో మార్చి 6, 7 తేదీలలో జరుగుతుంది ఢిల్లీ, రాజస్థాన్ ప్రాంతీయ సేనాని మేజర్ జనరల్ కె. భగవతిసింగ్ అధ్యక్షుడుగా ఏర్పడిన నిర్వాహక సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది

ఈ ప్రదర్శనం లోగడ ఇంపీరియల్ ఢిల్లీ అశ్వ ప్రదర్శనం అన్న పేరుతో నిర్వహించబడేది 1928 లో సైనిక అశ్విక దళం యీ ప్రదర్శనం ప్రారంభించింది. తదాది ఏటా జాతీయ అశ్వపోషక ప్రదర్శన సంఘం ఆధ్వర్యాన యీ ప్రదర్శనాన్ని నిర్వహిస్తున్నారు రాష్ట్రపతి డాక్టర్ ఎస్ రాధాకృష్ణన్ దీనికి ప్రధాన పోషకులు లెఫ్టినెంట్ జనరల్ పి కె కొచార్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు సైనిక ప్రధాన జనరల్ జె. ఎన్. చౌదరి పోషకులు.

నేషనల్ కాన్ఫరెన్స్ సభ్యులపై కాంగ్రెస్ ఫోరమ్ ఆరోపణలు

జమ్మూ, ఫిబ్రవరి 16 (యు ఎన్ ఐ)

లాల్ చౌక్, మహారాజ్ బజార్ పార్క్, మరికొన్ని ప్రాంతాలలో మాతమ శాఖాలయ భవనం పై పనిచేసుకుంటున్న జెండాలను తొలగించి నేషనల్ కాన్ఫరెన్స్ గూండాలు లాగి పారవేశారని ప్రొత్తగా స్థాపించబడిన కాశ్మీర్ కాంగ్రెస్ సోషలిస్ట్ ఫోరమ్ ఆరోపించింది గతంలోకూడా ఈ ప్రదేశాల్లో కాంగ్రెస్ జెండాను తీసివేయడం జరిగిందనికూడా వీరు ఆరోపిస్తున్నారు, ఈ చర్యకు పూనుకున్నవారిని పట్టుకొనవలసిందిగా వీరు అధికారులను కోరారు.

తెనాలి కాంగ్రెస్ కమిటీల ఎన్నిక ఫలితాలు

తెనాలి ఫిబ్రవరి 15

తెనాలి పి సి సి నియోజక వర్గంలో మండల కాంగ్రెస్ కమిటీలకు ఈ దిగువ పేర్కొనినవారు ఎన్నికైనారు:

తెనాలి టౌన్ 1 వ మండలం: శ్రీయుతులు ఇలి కోటేశ్వరరావు అరవపల్లి కోటేశ్వరరావు చెన్ను అయోధ్యరామయ్య, పాలడుగు కోటేశ్వరరావు కొత్త పలి కుటుంగరావు అత్తలూరు రామకృష్ణయ్య, పొన్నూరు కైలాసపతి జొన్నల శివారెడ్డి, పొతు జయరామి పెట్ట, పెరుగు కృష్ణమూర్తి, కాటిపత్తి కుటుంబరావు కేవరి వెంకటరెడ్డి, చంద్రమౌళి సత్యనారాయణ రావు, కోట చిన్న వెంకయ్య, అన్నం బ్రహ్మయ్య, మన్న వెంకటనారాయణ వెలగా వీరయ్య, బాగోజు వెంకటరావు అన్న వరపు సత్యనారాయణ, కంచర్ల వీరరాఘవయ్య

తెనాలి 2 వ మండలం: శ్రీయుతులు అళ్ళపాలంబయ్య, ఎస్. ఎ. జానీ సాహెబ్, కాటిపత్తి కాశయ్య కొడవలి శ్రీరాములు, దామర్ల అప్పారావు ఎం ఎ ఖలీల్ ఖాన్ తులిసెట్టి వెంకటేశ్వర్లు కొరాపాటి గోపాల కృష్ణయ్య, కూరపాటి బ్రహ్మయ్య ముసగా శేషారావు, కారుమూరు వాసుదేవస్వామి, దాసా చెన్నయ్య, పిల్లి చావిదు గడ్డిపాటి వరసింహారావు పోటమారి వెంకటేశ్వరరావు దేవిసెట్టి చిన్నబసవన్నయ్య, అవిగిడ్డ వెంకటేశ్వరరావు, పింగంరెడ్డి వెంకటేశ్వరు ఉప్పు వెంకటేశ్వర్లు, రాజపుత్ర మురహరిసింగు.

తెనాలి శివ మండలం: శ్రీయుతులు వెంకట రాధాకృష్ణమూర్తి కొమ్మూరు ఉళ్ళక్క మార్యదేవరలక్ష్మి, జానాయణ, కల్వమాను జగన్నాథరావు తోట వెంకటనామయ్య కొలూరు వెంకట సుబ్బారావు కొలూరు దుర్గాప్రసాదరావు, పుమ్మలచేని అంజయ్య ఆరుదల చంద్రశేఖర్, అడపా రాధాకృష్ణమూర్తి, పోతుకూచి శివరామకృష్ణమూర్తి మారెడ్డి అంకిరెడ్డి దేవినేని నాగేంద్రరావు, బత్తుల వేలేశ్వరి వెంకటేశ్వరరావు, కొత్తమాను రామకోటేశ్వరరావు దేవరపల్లి వెంకటస్వామిరెడ్డి తొండెపు శేషావతారం, బట్టాగోపాలరావు, యెలంచేని రామలింగయ్య, కుక్కల వీరయ్య, విష్ణుభొట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి.

చేబ్రోలు మండలం:

శ్రీయుతులు దేవభక్తుని బసవలింగయ్య, వానిరెడ్డి సాంబయ్య దేవరపల్లి లలితేంద్రనాథ్, కుందుర్తి సుబ్బారావు కావూరు వెంకటప్పయ్య, దేవభక్తుని శేషగిరి, సూర్యదేవర చంద్రమౌళి వానిరెడ్డిపూర్ణచంద్ర వరప్రసాదరావు సూర్యదేవర జ్వాలానరసింహారావు, యోగానందం వరపయ్య, దేవభక్తుని వెంకటప్పయ్య, వానిరెడ్డి సుబ్బారావు, ఆడుమల్లి కోటేశ్వరరావు సూర్యదేవం సాంబశివరావు డి ఎల్. వరపసోపారావు, దేవభక్తుని జ్వాలా నరసింహారావు, దానిరి రాజగోపాలరావు వాగుభైరవి వెంకటేశ్వరరావు.

పెదరావూరు మండలం:

చిలపరమిం: శ్రీయుతులు అవుదు సోమారెడ్డి, జంగా వెంకటరెడ్డి తుమటి వీరారెడ్డి అవుదు సుబ్బారెడ్డి

కంచర్లపాలెం: శ్రీయుతులు చుక్కపల్లి కృష్ణమూర్తి, ఎర్రగుంటలక్ష్మయ్య చుక్కపల్లి వెంకటనత్యనారాయణ కోటేశ్వరరావు

పెదరావూరు: శ్రీయుతులు పాలడుగు కోటేశ్వరరావు. అమర్లపూడి భూషణం, శాఖమూరి రామమోహనరావు పాలడుగు సూర్యనారాయణ.

తేలప్రోలు: శ్రీయుతులు పన్నపనేని వెంకటేశ్వర్లు, వేమూరు సుబ్బయ్య

నేలపాడు: శ్రీయుతులుపోపూరింగారయ్య కన్నెగంటి వెంకటరావు

బుర్రిపాలెం: శ్రీయుతులు పెమ్మసాని రాజారావు, శాఖమూరి సూర్యనారాయణ, వజ్రభూషణం, పొమగుపాటి నీలాంబర.

ఎడ్లపల్లి మండలం

ఎడ్లపల్లి: శ్రీయుతులు అరుమళ్ళ పిచ్చయ్య, అలపాటి మల్లికార్జునరావు తెరుకూరి కృష్ణమూర్తి, అలపాటి వెంకట సుబ్బారావు, మస్తాన్ ఖాన్, దాసరి కోటేశ్వరరావు

శ్రీరంగవరం: శ్రీయుతులు అలపర్తి

చౌ ఎన్-లై జనరల్ నెవిన్ విందు

రంగూన్ ఫిబ్రవరి 15 (పి.టి.ఐ)

చైనా ప్రధాని చౌ ఎన్-లై ఐదు దినాల మహాత్మ్యావ పర్యటనకై బర్మాకు వచ్చిన సందర్భంలో చైనా ప్రధాని గౌరవార్థం బర్మా విప్లవ మండలి అధ్యక్షుడు జనరల్ నెవిన్ ఏర్పాటు చేసిన విందులో ఉభయులు పరస్పరం అభినందించుకున్నారు.

చైనా ఉప ప్రధాని మార్షల్ చెన్ యి, నెవిన్ సతి, చెన్ యి సతి, తదితరులు ఈ విందులో పాల్గొన్నారు.

"ప్రయాణ, రవాణా సౌకర్యములు అభివృద్ధి చెందిన ఆధునిక యుగంలో భిన్న దేశాల మధ్యన, ప్రజల మధ్యన వున్న హితత్వం అధికమౌతున్న పరిస్థితులలో పొరుగువారం, మైత్రీభావం పెంపొందట మిక్కిలి అవసరం అని జనరల్ నెవిన్ చైనా ప్రధానికి, ఆయన చెంత వచ్చిన ప్రతినిధులకు స్వాగతం చెప్పుతూ అన్నారు

ప్రాచీనమైన మైత్రీ సంబంధాలను పునరుజ్జీవింపజేసినట్టి అధికార వర్గాల పని అయిపోవడంతో ముగింపివలసిందే. మానవ మైత్రీ సంబంధాలు నెలకొల్పటానికి కృషి చేసినందుకు జనరల్ నెవిన్ చైనా ప్రధానిని అభినందించారు.

జనరల్ నెవిన్ చైనా బర్మా సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ ఉభయ దేశాల మధ్యన గల మహాత్మ్యావ సంబంధాలు పంత్సు ప్రతికరంగా ఉన్నాయని రెండు దేశాలు పరస్పర సహకారంతో అన్నిరంగాలలో అభివృద్ధిని సాధించాయని అన్నారు.

పి.వి.జి. రాజుకు సంజీవరెడ్డి అభినందన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15

భారం పదిరోజుల తరువాత కాబినెట్ మాజీ ముఖ్యమంత్రిగా చేసిన వ్యవహారాలకు బదలాయించి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి వేడుకక్కడ అన్నారు.

"శిశు సంక్షేమానికి జాతీయవిభాగం" పై చర్చాగోష్ఠిలో అంతర్యోపన్యాసం చేస్తూ అలా అభివర్ణించకోవడం తనకు సంతోషదాయకమేనని, కాని కాంముఖ్యమంత్రిగా ఉండలేకపోవడం కేవలం కాంట్లు ఈ భూమండలంలోని ప్రతిజీవంపైన తనను ప్రశంసించవలసిందిగా ఎవరూ కోరలేని ఆయన అన్నారు.

సాంఘిక సంక్షేమ రంగంలో ముఖ్యంగా శిశు సంక్షేమ పథకాలు [illegible] కృషి చేసిన [illegible] శ్రీ పి వి జి రాజును అభినందించారు.

గుంటుక నర్సయ్య అభినందన గ్రంథ సమర్పణ

హైదరాబాద్ ఫిబ్రవరి 15

"జీవితోద్యమ పితామహ" శ్రీ గుంటుక నరసయ్య పంతులు షష్టిపూర్తి ఉత్సవం శ్రీ బత్తిని పొట్టెన్న బి ఎ ఎల్ టి పి. అధ్యక్షత క్రింద ఈనెల 19వ వగలు రెండు గంటలకు వివర్స్ వెల్ ఫేర్ ట్రస్టు భవనంలో జరుగుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, శ్రీ కొండాలాక్ష్మణ్ బాపూజీ అధ్యక్షతన వెలువెల్లబడిన ఉత్సవ కమిటీ అభినందన గ్రంథము, విద్యానిధి సమర్పిస్తుంది.

విశాఖపట్నంలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం

6,500 మందికి ఉద్యోగాలు లంభించే అవకాశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 15

విశాఖపట్నంలో త్వరలో పైప్రాటు రంగంలో ప్రారంభం కానున్న కోరమాండల్ ఫెర్టిలైజర్స్ సంస్థ నిర్మాణం పూర్తయినమ్మట. యిక్కడ పని చేయటానికి ప్రతిదినం దాదాపు 6 500 మంది కావలసి వుంటుంది.

కోరమాండల్ ఫెర్టిలైజర్సు సంస్థలో పనిజరిగి పనిచేసే అమెరికా కంపెనీలలో నొకటయైన ఇంటర్నేషనల్ మినరల్ & కెమికల్ కార్పొరేషన్ ప్రజా వ్యవహారాల డైరెక్టర్ శ్రీ వెల్లపాలెం, ఒకరోజు అధికారపర్యటన నిమిత్తం ఇవ్వాళ యిక్కడకువచ్చి. ఈ ఫ్యాక్టరీ నిర్మాణ రెండు సవత్సరాలలో పూర్తయితుందని ఈ ఫ్యాక్టరీలో పనిచేయటానికి 3500 నుండి 4 వేలు వరకు కార్మికులు కావలసి వుంటుందని చెప్పారు.

ఈ ఫ్యాక్టరీ నిర్మాణంలో దాదాపు 7000 మంది సాంకేతిక నిపుణులు వివిధ శాఖలలో కార్యాలయ

సమితిలో ఆఫ్రికా ప్రతినిధుల నిరుత్సాహ వైఖరి

స్వదేశాలలో అవాంఛనీయ పరిణామాలవల్ల ఐక్యతకు హాని కల్గుతున్న సూచన

ఐక్యరాజ్యసమితి న్యూయార్క్, ఫిబ్రవరి 16 (యు.ఎన్.ఐ.) ఐక్యరాజ్యసమితిలోని ఆఫ్రికా ప్రతినిధులలో నిరుత్సాహం ప్రబలుతోంది

ఆఫ్రికా ఖండంలోని వివిధ ప్రాంతాలలో వివాదాలు పెరిగిపోతున్నందువల్ల ఆఫ్రికా దౌత్యాధికారులు రోజురోజుకు చికాకుచెందుతున్నారు.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ యిటీవల చేసిన కొన్ని వ్యాఖ్యలలో యీవివాదాలు కేవలం శైశవ అస్థిత్వంలో వచ్చే ఇబ్బందులని వివరించడానికి ప్రయత్నించినప్పటికీ తీవ్రమైన యీ ఆఫ్రికా సమస్యలు ఐక్యరాజ్యసమితికి అఫ్రికన్లకు మితిమీరిన కాళ్ళాన్ని కలిగిస్తాయనే విషయం ఉథాంట్ వలెనే అధికారులకు ఆఫ్రికా దౌత్య ప్రతినిధులకు బాగా తెలుసు

ఐక్యరాజ్యసమితిలోని ఆఫ్రికా దౌత్య ప్రతినిధుల కాళాలను మూడు విధాలుగా విభజించవచ్చు రాజకీయ ఆందోళన, ఆఫ్రికాలోని పరిహద్దు సంఘర్షణలవల్ల వారిలో యీ రాజకీయ ఆందోళన బయలుదేరింది.

అల్జీరియా మొరాక్కో మధ్య బహిరంగంగా చెలరేగిన పరిహద్దు తగాదాను అదుపులో పెట్టడానికి చాలా తీవ్రమైన కృషిఅవసరం ఇథియోపియా సోమాలి మధ్య యిటీవల చెలరేగిన పరిహద్దు సంఘర్షణల వల్ల మరొక సమస్య ఉత్పన్నమైంది.

ఈ సంఘర్షణలు భద్రతా మండలిలో చర్చకు రాకుండా నిరోధించడానికి ఐక్యరాజ్య సమితిలోని ఆఫ్రికా ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు

ఆఫ్రికాలోని పరిహద్దు సమస్యలన్నిటి విషయంలోను సామాన్య సూత్రంగా, యథాతథ పరిస్థితిని గుర్తించడంద్వారా సమస్య పరిష్కారానికి చారువ్సలామ్‌లోని విదేశాంగ మంత్రుల సమావేశం కృషి చేస్తోంది.

ఇథియోపియా సోమాలి పరిహద్దు తగాదాను మొదట్లో వే అణచి [illegible] ఆఫ్రికా [illegible] పరిహద్దు [illegible] రేగవచ్చునని ఐక్యరాజ్య సమితిలోని ఆఫ్రికా వర్గాలు భీతిచెందుతున్నాయి

ఈ విధంగా ఆఫ్రికా ఖండంలో పరిహద్దు తగాదాలు బయలుదేరట వల్ల, ఆఫ్రికా ఐక్యతకేగాక ఆర్థిక పురోభివృద్ధికూడా దెబ్బతియవచ్చునని దాని వల్ల ఆఫ్రికాలో తీవ్రమైన రాజకీయ సమస్యలు బయలుదేరవచ్చునని వారు భీతిచెందుతున్నారు,

రువాండా-బురుండి తగాదా పై వారిలో ముఖ్యంగా ఎత్యాభావం బయలుదేరింది. ఈ తగాదాలో ఇంతవరకు సుమారు 12 వేలమంది వతుని కొండజాతివారిని విద్రాణిణ్యంగా చంపారని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తోంది. దీనికి ఒక అంతం కనిపించడ లేదు ఈ సమస్యే ముఖ్యంగా ఉథాంట్‌కు నిరుత్సాహాన్ని, విధాదాన్ని కలిగిస్తున్నట్టు కనిపిస్తోంది రువాండా - బురుండిలో జరుగుతున్న యీ ఘాతుక చర్యను సవిధంగా అంత మొందించాలో ఎవరికీ తెలియనందువల్ల దీనిపై మరి తీవ్ర ఆందోళన కలుగుతోంది

ముఖ్యంగా కెన్యా వంటి తూర్పు ఆఫ్రికా దేశాలు బ్రిటన్ వంటి వలస రాజ్యాలు [illegible] యాన్ని అర్థించవలసి వచ్చినందుకు ఆఫ్రికా ప్రతినిధులు అవమానాన్ని చెందుతున్నారు.

ఇటీవల ఘనాలో జరిగిన సంఘటనల పట్ల ముఖ్యంగా ఘనా అధ్యక్షులును ఎన్ క్రుమానియంతృత్వపై ఖరిపట్లఘనా ప్రతినిధివర్గ సభ్యులతో సహా ఆఫ్రికా ప్రతినిధులు సిగ్గుపడుతున్నారు

ఘనాలో వి యూనివర్సిటీలకు, విద్యార్థులకు గల స్వాతంత్ర్యంపై ఎన్ క్రుమా యటీనల చేసిన విమర్శనమ క్రమేణా ఘనా నియంతృత్వ రాజ్యంగా మారుతోందనడానికి నిదర్శనంగా భావిస్తున్నారు

ఐక్యరాజ్యసమితిలో ప్రపంచ రాజకీయాలపై నిశ్శబ్దమైన ప్రభావాన్ని చూపించగలమనే ఆఫ్రికా ప్రతినిధుల నమ్మకాన్ని ఆత్మవిశ్వాసాన్ని ఆఫ్రికాలోని పరిస్థితులు బలహీన పరిచాయి

ఇంతవరకు ఆఫ్రికా ప్రతినిధుల ప్రభావం చెలుతూ వేవచ్చిన ఐక్యరాజ్య సమితివలసతత్వ నిర్మూలనవంఘం చర్యలతో ఆఫ్రికా ప్రతినిధులస్థానంలో ని ఈ మార్పు కనుపించవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

రవీంద్రభారతిలో నృత్యరూపక ప్రదర్శనలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16

విశ్వకవి రవీంద్రనాథ్ ఠాకూరు రచించిన "హంగ్రిస్టోన్స్"ను ఇతివృత్తగా గ్రహించి ప్రభాత్ గంగూరి రూపొందించిన నృత్య నాటికను నిన్న సాయంత్రం "లిటిల్ బాలి టూర్స్" రవీంద్రభారతిలో ప్రదర్శించారు. ప్రేక్షకులు రెండు గంటలసేపు అద్భుతాను భూతులతో చకితులైనారు

ప్రభాత్ గంగూలి సృష్టించిన నృత్యరూపక కథాసంవిధానాన్ని సమర్థించి భూత గృహంలోనుంచి బయటపడటానికి స్వేచ్ఛను పొందటానికి ప్రేతాత్మలు అగ్రహచుట్టూ చక్రభ్రమణంచేస్తూ ఉంటాయి గంగూలి బృందంలోని కళాకారులు అత్యంత సమర్థతతో బంధీకృతమైన ప్రేతాత్మల దయనీయస్థితిని అతివాస్తవికదృష్టితో ప్రతి బింబింపజేస్తారు

ఈ కళాకారుల బృందం ఫిబ్రవరి 16వ 'పంచతంత్రం' నృత్యరూపకం ప్రదర్శిస్తారు విశ్వకళా ఇంద్రప్రపారియోన్ యాజమాన్యంక్రింద ఈ ప్రదర్శనాలు జరుగుతున్నాయి.

మసూచి నిర్మూలన కార్యక్రమ నిర్వహణ ఉద్యోగుల సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (యు.ఎన్.ఐ.)

మసూచి వ్యాధి నిర్మూలన కార్యక్రమం నిర్వహిస్తున్న ఉద్యోగుల సమావేశ వచ్చేమ గళవారం వాడు ఇక్కడ ప్రారంభమౌతుంది

మసూచి నిర్మూలలో ఇంతవరకు సాధించిన ఫలితాలను ఈ సమావేశం సమీక్షిస్తుంది

1948లో మసూచివ్యాధి తీవ్రంగా చెలరేగిన ప్రాంతాలనుండి అందిన వివేదికలను ఈ సమావేశం చర్చిస్తుంది

గాల్ సమావేశంలో ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీల విధానంపై అంగీకారం

డిగాల్‌తో చర్చల అనంతరం ఎర్హార్డ్ ప్రకటన

పారిస్, ఫిబ్రవరి 16 (యు.ఎన్.ఐ)

అమెరికా, ఫ్రాన్స్ రెంటిలో చేసి అభిప్రాయాలలో అంగీకరించి వ్యత్యాసాలపై నిర్ణయించుకో వలసిన అవసరం పశ్చిమ జర్మనీకి ఏర్పడినదనే అభిప్రాయం పూర్తి తప్పని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ నిన్న ఇక్కడఅన్నారు.

ఈ విషయంలో కాని మరే విషయంలో కాని తమ నిర్ణయాన్ని తెలపవలసినదిగా కోరలేదని డిగాల్ తో రెండు రోజులు చర్చలు జరిపిన అనంతరం పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రపంచిస్తూ పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ లుడ్వింగ్ ఎర్హార్డు అన్నారు

విషాదగ్రస్తమైన అంశాలను చర్చించకుండా వదలలేదనీ, అయితే ఉభయ దేశాల సంబంధాలకు దీనివల్ల విఘాతం కలగకపోవడం లేక మరింత పటిష్టమయాయని పారిస్ నుండి బాన్ వెళుతూ ఆయన అన్నారు.

కమ్యూనిస్ట్ చైనా ఫ్రాన్స్ గుర్తించడంపై వ్యాఖ్యానించవలసినదిగా కోరగా, స్వతంత్ర ప్రతిపత్తిగల దేశం గైకొన్న నిర్ణయంపై తనకు వ్యాఖ్యానించవలసిన పనిలేదని ఆయనసమాధానమిచ్చారు.

టారిఫ్ తగ్గింపులపై జెనీవాలోజరుగనున్న ఘాట్ సమావేశంలో అనుసరించవలసిన విధానంపై పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్‌లమధ్య అంగీకారం కుదిరినట్టు ఆయన తెలిపారు.

యూరోప్ రాజ్యాలమధ్య సహకారాన్ని సాధించే విషయాన్ని గురించి ప్రస్తావించగా ఏవో రెండుదేశాల మధ్య జరిగే చర్చలలో అది పరిష్కారంకాదని ఆయన సమాధానమిచ్చారు హాలెండ్ బెల్జియం దేశాలలో పర్యటించినప్పుడు ఈవిషయంపై తాను చర్చలు జరపగలనని ఆయన అన్నారు

ఈ వేదనలో బెర్లిన్ కు డిగాల్ రానున్నట్టు ఆయన ప్రకటించారు.

ప్రభుత్వ శాఖలలో లంచగొండితనం నివారణసమితి ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 పిటిఐ

లంచగొండితనాన్ని నివారించటానికి, ప్రజల కష్టాలు తొలగించటంలో సహకరించటానికి ఇటీవల చెలరేగిన అవినీతి సంస్థ-వ్యయ సమాచార సమితి నిన్నటిదినం కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ జి ఎల్ నందా గృహంలో సమావేశం జరిపింది, మాజీ గవర్నర్, ఈ సమితి జనరల్ కార్యదర్శి శ్రీ ధింసేన్ పరిచారి, శ్రీ బ్రిజ్ కిషన్ చాందివాలా అఖిలభారత కాంగ్రెసు మాజీ జనరల్ కార్యదర్శి శ్రీ కె.కె.షా ఈ సమావేశానికి హాజరైనారు.

పరిపాలనా యంత్రాంగంలోని అవినీతిని గురించి ఈ సమితి ద్వారా ఫిర్యాదులను తీసుకోవటానికి, కేంద్ర ప్రభుత్వం కొందరు ప్రత్యేకాధికారులను నియమిస్తుందని తెలుస్తోంది. ఢిల్లీ పరిపాలనా శాఖనుగురించి ఫిర్యాదులను స్వీకరించే సందర్భంలో ఒక ప్రత్యేకాధికారిని నియమిస్తారనికూడా తెలుస్తోంది,

నిన్నటిదినం జరిగిన సమితి సమావేశంలో, ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన ఉపయుక్త సంయోగ సంధానకర్తగా వ్యవహరించి ప్రజలకష్టాలు నివారించటానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించబడింది ప్రజలవద్దనుండి ఫిర్యాదులు స్వీకరించటానికి అనుసరించవలసిన విధానాన్ని నిర్ణయిస్తూ,ఈసమితి రెండు వారాలలో కార్యక్రమాన్ని రూపొందిస్తుంది నూతనంగా నిర్ణయించే విధానాన్ని అమలుపరించి ఫిర్యాదులను ప్రత్యేకాధికారులకు పంపటానికిపూర్వం అవసరమైన పరిశీలన జరుపుతారు.

సెరబ్రెఖామా తీవ్ర అస్వస్థత

(ఫ్రాన్సిస్ చౌస్ బెచూవాలాండ్), ఫిబ్రవరి 16 (రాయిటర్)

బెచూవాలాండ్ యొక్క ప్రెసిడెంటు సెరెట్సెఖామా నిమోనియా జ్వరంవల్ల తీవ్ర అస్వస్థులుగా ఉన్నారని నిన్న ఇక్కడ ప్రకటించారు.

విజయవాడలో జిల్లా పంచాయతీల సంఘ కార్యవర్గ సభ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 16 :

కృష్ణాజిల్లా పంచాయతీల అసోసియేషన్ కార్యవర్గ సమావేశం యిక్కడ జిల్లా పరిషత్ అతిథిగృహంలో శ్రీ ఘంటా కృష్ణమూర్తి అధ్యక్షతన నిన్న జరిగింది. "అధికార వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని" అనుసరించి మొదటగా ఏర్పాటు చేయబడిన పంచాయతీలను, ఒకదానితో నొకటి చేర్చే కార్యక్రమానికి పూనుకొని "అధికార వికేంద్రీకరణ" యొక్క మూల సిద్ధాంతానికే అపూర్వ కలగించవద్దని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఈ సమావేశంలో తీర్మానించారు

కృష్ణాజిల్లాలోని పంచాయతీల అధ్యక్షుల పర్యవసాన సమావేశ మార్చిలో 20వ తేదీ లోపల గుడివాడలో జరపాలని ఈ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి స్థానిక స్వపరిపాలనా శాఖా మంత్రి శ్రీ ఎం. వెంకట్రాంరెడ్డి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ యం ఆర్ అప్పారావు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ పైడి శివరామప్రసాద్ ప్రభృతులను ఆహ్వానించాలని పై సమావేశంలో నిర్ణయించారు.

సమితి జిల్లా, రాష్ట్ర స్థాయిలలో 1961 62 62-63 సంవత్సరాలలో ఉత్తమ పంచాయతీలుగా నిర్ణయించబడిన బాటిక్ 1 [illegible] పంచాయతీల విలువగల వెండి పతకాలను ఈ సమావేశంలో సహకారి శాఖాని కార్యవర్గ తీర్మానిం[illegible]

ఆహార పదార్థాల అధికోత్పత్తికిసోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ఆదేశం

మాస్కో ఫిబ్రవరి 16 (రాయిటర్)

వ్యవసాయ రంగంలో ముఖ్యంగా ధాన్యం, మాంసం, పాలు విషయంలో శీఘ్రగతిలో అధికోత్పత్తి సాధించడానికి చర్యలు గైకొనవలసినదిగా సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ నన్ను ఆదేశించింది,

సెంట్రల్ కమిటీ మహాసభ కడపటి సమావేశంలో పైవిధంగా ఆదేశిస్తున్న తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు

వ్యవసాయ రంగంలో శాస్త్రీయ పద్ధతులను, రసాయనిక పదార్థాలను, యంత్రపరికరాలను విశేషంగా వినియోగంలోకి కొనితీసుకొనడం అవసరమని ఈ తీర్మానంలో కోరారు

పశుపోషణ రంగంలో చాలా పురోభివృద్ధి సాధించారని 1970వ సంవత్సరం నాటికి మాంసం ఉత్పత్తి రెండుకోట్ల నుండి రెండు స్థరకోటి టన్నుల వరకు హెచ్చగలదని, పాలు ఉత్పత్తి కూడా చాలావరకు 18 కోట్ల టన్నులు ఉండగలదని తీర్మానంలో పేర్కొన్నారు.

చైనీస్ నాయకులను అభినవ "ట్రాట్స్కీ" వాదులుగారష్యావర్ణన

మాస్కో, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ.)

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ ప్రభావాన్ని తగ్గించడానికి కొత్తగా చెలరేగిన ట్రాట్స్కీ వాదులుగా చైనా నాయకులను సోవియెట్ ప్రధాని క్రుశ్చేవ్ విమర్శించడంవల్ల చైనా యుద్ధోన్మాద కార్యకలాపాలను రష్యా బహిరంగంగా వ్యతిరేకించే మాచనలు కానవస్తున్నాయని మాస్కోలోని పి.టి.ఐ విలేఖరి వ్రాస్తున్నాడు,

మొన్న జరగిన సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ పర్యవేక్షణ సమావేశంలో క్రుశ్చేవ్ చైనాను నిశితంగా విమర్శించారు శాంతిని విచ్ఛిన్నంచేసే ఘటనలు దేశాల మధ్య శాంతియుతసహజీవనాన్ని వ్యతిరేకించటంవంటి చైనా నాయకుల విధానాలను సహించే రష్యా ఓర్పు పూర్తిగా అంతరించిందని దీనివల్లప్పుడు అవుతోంది

చైనా నాయకుల యుద్ధోన్మాదాన్ని సోవియట్ యూనియన్ మరొకపార్టీ పట్టిదాకకు లెకుండా బహిరంగపరుస్తుందా అనే విషయం యిప్పుడే చెప్పటం సాధ్యంకాదు

క్రుశ్చేవ్ సమావేశ పూర్తి పాఠాన్ని ప్రావ్దా ప్రచురించినప్పటికీ సోవియెట్ పత్రికలు చైనాను గూర్చి ప్రస్తావించలను ప్రచురించకపోవటం చాలా ముఖ్యమైన విషయమని పరిశీలకులు భావిస్తున్నారు

పశ్చిమ బెర్లిన్ వాసులకు తూర్పుబెర్లిన్ పర్యటన అనామోదయోగ్యం

ఈస్టర్ పండర్భంలో ప్యాసుల జారీపై ఎర్హార్డ్ ప్రకటన

బాన్ ఫిబ్రవరి 16 (రాయిటర్)

తూర్పుబెర్లిన్‌లోని తమ బంధువులను చూసివారవడానికి వీలుగా క్రిస్టమస్ పండర్భంలో పశ్చిమబెర్లిన్ వాసులకు తూర్పు బెర్లిన్ లో ప్రవేశానికి అనుమతిస్తూ తూర్పుజర్మనీ పత్రాలు జారీచేసినట్టు ఈసారి మరే పండర్భంలో చేయడానికి పశ్చిమజర్మనీ అంగీకరించదని ఛాన్సలర్ ఎర్హార్డ్‌గిల్డ్ రాత్రి ఇక్కడ అన్నారు,

తూర్పుజర్మనీవారు తమ రాజకీయ లక్ష్యాలను ఈదేర్పుకోవడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారనీ అయన ఆరోపించారు

రాజకీయంగా అనామోదయోగ్యమైనప్పటికి మానవతాదృక్పథంపై ఆలోచిస్తే పశ్చిమజర్మనీ దీనికి అంగీకరించదనీ, ఇకమీదటమాత్రం ఈస్టర్ కుశాని మరేపండుగకుశాని ఈపత్రాలు జారీకి తాము అంగీకరించలేమని ఆయన అన్నారు

అమెరికాలో దారిద్ర్య నిర్మూలన పథకం: కొత్తమంత్రి నియామకం

వాషింగ్టన్, ఫిబ్రవరి 15

అమెరికాలో ఇంకా ఎక్కడెక్కడ మిగిలిఉన్న దారిద్ర్యాన్ని నిర్మూలించే పథక నిర్వహణ బాధ్యతను ప్రెసిడెంటు జాన్సన్, శాంతిదళం డైరెక్టర్ పార్లెంట్ మైర్‌కి అప్పగించారు. ఇందుకోసం ఆయనకు కాబినెట్ హోదాకూడా ఇవ్వబడింది.

శ్రీ మైర్‌కి ప్రెసిడెంటుకు సహాయకుడు (అసిస్టెంట్ టుది ప్రెసిడెంట్) హోదా ఇస్తూ మంగళవారంనాడు శ్రీ జాన్సన్ ఈ నియామకం చేశారు. మంత్రివర్గ సమావేశాలకు ఆయన హాజరుకావాలనిఆ తరువులో ప్రెసిడెంటుతెలిపారు

అమెరికాలో దారిద్ర్య నిర్మూలన పథకాలన్నిటినీ సమన్వయ పరచటం, వీటిని రాష్ట్రాల, స్థానిక ప్రభుత్వాల, ప్రయివేటు సంఘాల పథకాలతో సంలీన పరచటానికి కృషిచేయటం ఈ హోదాలో ఈయన బాధ్యత, శ్రీ మైర్‌కి కి సిబ్బందితో వ్యాపారం ఉన్నది ఈయన స్వర్గీయ ప్రెసిడెంటు కెన్నెడి జ్ఞాపకమరది "దారిద్ర్య నిర్మూలనోద్యమం అమెరికా మంత్రివర్గం బాధ్యతలో ముఖ్యభాగం కనుకమీరు మంత్రివర్గ సమావేశాలకు హాజరవుతూ ఉండాలని కోరుతున్నాను

శ్రీ మైర్‌కి శాంతిదళం డైరెక్టరుగా కూడా ఉంటూవేఉంటారు. ప్రెసిడెంటు జాన్సన్ గతమాసంలో, దేశస్థితి సందేశంలో అమెరికాలో అక్కడక్కడ ఇంకాఉన్న దారిద్ర్యావశేషం మీద యుద్ధం ప్రకటించారు.

అమెరికా జనాభాలో సుమారుగా 80 మంది అనుభవిస్తున్న సంపన్న జీవితంలో పాలుపంచుకో లేకుండా ఉంటున్న ప్రజలకు ఈవిధం సహాయపడుతుంది. అమెరికా ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం సంవత్సరానికి 3,000 డాలర్లు లోపు ఆదాయం గలవారంతా పేదవారి క్రింద లెక్క.

అమెరికా ప్రభుత్వ కార్మికశాఖ, ప్రజారోగ్య, విద్యాసంబంధమైనశాఖ, పౌర అభివృద్ధిశాఖ కూడా ఈ దారిద్ర్య నిర్మూలన ఉద్యమంలో సుఖ్యభూమికలు నిర్వహించగలవను కొంటున్నారు.

వి. టి. కె. మృతికి కొండా లక్ష్మణ్ బాపూజీ సంతాపం

హైదరాబాద్ ఫిబ్రవరి 16 (ఎ.ఎన్ ఎస్)

హైదరాబాద్ పెంట్రల్ కోఆపరేటివ్ యూనియన్ కార్యవర్గసమావేశం మొన్నటినం శ్రీకొండాలక్ష్మణ్ బాపూజీ అధ్యక్షతక్రింద జరిగి ది. భారత దేశపు కోఆపరేటివ్ యూనియన్ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ వి టి కృష్ణమాచారి మృతికి సంతాపం వెలిబుచ్చుతూ ఈ సమావేశంలో సానుభూతి తీర్మానంచేశారు ఆయన మరణం వల్ల దేశానికి గొప్పకొరత కలిగిందని ఈలోటును భర్తీచేయటానికి చాలాకాలం పడుతుందని పై తీర్మానంలో తెలిపారు దేశంలో సహకారోద్యమానికి ఆయన కడపటి దినాలలో చేసిన సేవను ప్రశంసించారు.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ ప్రత్యేకగా ఒక ప్రకటనచేస్తూ "శ్రీ వి. టి కృష్ణమాచారి, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడుగా భారతీయ ఆర్థిక విధానాన్ని పునర్వ్యవస్థీకరించడంలో ప్రముఖపాత్ర వహించారు ఆయన ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షపదవినుండి విరమించిన తరువాత భారతీయ సహకారోద్యమానికి అమూల్యమైన సేవ చేశారు"

స్వర్గీయ కృష్ణమాచారి పవిత్రస్మృతి చిహ్నంగా హైదరాబాద్ కోఆపరేటివ్ యూనియన్ కార్యాలయాలు వాడు మూసి వేశారు. ఇతర కోఆపరేటివ్ సంస్థలు కూడా తమ కార్యాలయాలు మూసివేయాలని ఆదేశించారు.

మాలాలి టన్నెల్‌కు మైసూరు మంత్రి ప్రారంభోత్సవం

శరావతి ప్రాజెక్టు వల్ల దేశంలో చౌక ధరకు విద్యుదుత్పత్తి

మైసూరు ఫిబ్రవరి 15 (పి టి ఐ.)

మైసూరు పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ శరావతి ప్రాజెక్టు వద్ద నిన్న 2125 అడుగులు నిడుపుగల మాలాలి టన్నెల్‌కు ప్రారంభోత్సవం జరిపారు

శ్రీ వీరేంద్రపాటిల్ ఈ పండర్భంలో ఉపన్యసిస్తూ శరావతి హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు వల్ల భారత దేశమంతటిలోను మిక్కిలి చౌక ధరకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుందని చెప్పారు శరావతి ప్రాజెక్టు నిర్మాణం పూర్తియైన విమ్మట మైసూరు రాష్ట్రంలో విస్తృతమౌతున్న విద్యుత్సరఫరా అవసరములు యీదేశపు తరువాత, అదనంగా ఉన్న విద్యుచ్ఛక్తిని తర ప్రాంతాలకు సరఫరా చేసే విషయం ఆలోచించవలసి వుంటుందని ఆయన అన్నారు.

కాలిందివంటి యితర విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను ప్రారంభించి చాలని సంకల్పించిట్లు రాష్ట్ర మంత్రి చెప్పారు కొన్ని మైనర్ ప్రాజెక్టుల విషయం ఆలోచనలో ఉన్నప్పటికీ వీటి వల్ల లభించే విద్యుచ్ఛక్తి వర్తమాన కాలంలో గాని అద్యతన భావిలో గాని రాష్ట్రావసరములకు చాలదు

రాష్ట్ర మంత్రి దక్షిణ పవర్ గ్రిడ్ గురించి ప్రస్తావిస్తూ, మైసూరుకు పంపిణీచేసేంత వరకు అదనంగా విద్యుచ్ఛక్తి లభించే అవకాశంపైన ఈప్రకటి ఆధారపడి వుంటుందన్నారు.

మాలాని టన్నెల్, కాంకశాలి ప్రవాహం నుండి ప్రారంభమై నీటి ప్రధాన రిజర్వాయరునకు తీసుకొని వెడుతుంది

దేశానికి ఆర్థిక సౌభాగ్యాన్ని కలిగించే శరావతి ప్రాజెక్టు బెంగుళూరునకు 240 మైళు దూరంలో షిమోగా జిల్లాలోని మల్నాడ్ అరణ్య, లోయల మధ్యభాగంలో ఉన్నది.

న్యాయశాఖలోనిష్పాక్షికత అత్యంత ప్రధానం

సుప్రీమ్‌కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గజేంద్ర గడ్కర్ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (పి టి.ఐ)

దేశంలో న్యాయపరిపాలనకు పుట్టారియైన న్యాయపరిపాలనాశాఖ "ఎట్టి లంచగొండితనపు ఫిర్యాదులకోడను తన పేరునకు కళంకం కలిగించుకోకూడదు." అని భారత దేశపు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. బి గజేంద్రగడ్కర్ నిన్నటిదినం ఇక్కడ చెప్పారు

"న్యాయపరిపాలనా ప్రమాణ నిష్పాక్షికతకు ఎమర్థతకు ప్రేమకు ఎట్టి అపేక్షణల గురుగువలతో నైనా మలినం కాకూడదనికూడా" ఆయనఅన్నారు

పంజాబ్ హర్యానాలోర్టు న్యాయవాదులసంఘం ప్రధాన న్యాయమూర్తి శ్రీ గజేంద్రగడ్కర్ గౌరవార్థం ఏర్పాటుచేసిన విందాసమావేశంలో ప్రధాన న్యాయమూర్తి ఉపన్యసిస్తూ పైవిధంగా అన్నారు.

న్యాయపరిపాలనా శాఖ యొక్క పటిష్టత, సాధారణంగా ఈ శాఖావట్ల ప్రజానీకానికిగల విశ్వాసంపైన, ప్రత్యేకంగా కోర్టు వ్యవహారాలలో నిమగ్నులైన ప్రజలకుగల నమ్మకంపైన ఆధారపడి యుంటుందని శ్రీ గజేంద్రగడ్కర్ చెప్పారు.

కాగా న్యాయమూర్తులు న్యాయవాదులు పరస్పర సహకార భావంతో వృత్తిసంబంధమైన ఉన్నతపైన తిక పరిమాణాలు నిలుపుకొంటూ, విద్యుక్త విధులను నిర్వహించటంద్వారా ప్రజల విశ్వాసాన్ని చూరగొనటానికిఅర్హతను పొందాలి అనిఆయన ఉద్బోధించారు.

దేశం అవలంబిస్తున్న ప్రజాస్వామ్య జీవితవిధానాన్ని శక్తివంతంగా కొనసాగించటానికి జాతీయసమైక్యతకు దోహదం కలిగించటానికి న్యాయపరిపాలనా శాఖ ఒక విశిష్టమైన పంథోగమాత్రమని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

న్యాయపరిపాలన ఉదాత్తభావనలో, సామాజిక సేవలో ఒక భాగం.

న్యాయ శాఖను,పరిపాలనా విభాగం నుండి వేరుచేయటమే ప్రజా స్వామ్య జీవిత విధానంలోని ప్రాథమిక సిద్ధాంతం, నిజానికి ఈ సిద్ధాంతాన్ని మన దేశం చాలా కాలంక్రిందటనే ఆమోదించింది. "మన దేశంలోని కొన్ని ప్రాంతాలలో ఈ ప్రాథమిక సిద్ధాంతాన్ని యెందుకు అమలుపరచటం లేదో వాకు అర్థం కావటం లేదు"అని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు,

"న్యాయశాఖలో పనిచేసే అధికారుల పని, కొన్ని సందర్భాలలో న్యాయమూర్తులపైన అంచగొండి తనాన్ని ఆరోపిస్తూ చేసే ఫిర్యాదులకన్నా మనం [illegible] పనిచేయలేము

"జాతీయ ఆర్థికయిక పరిస్థితి కారణంగా న్యాయశాఖను, పరిపాలనా శాఖ మండి వేరుచేయకూడదనే వాదం కేవలం అర్థరహితంగా కనపడుతుంది."

ఢిల్లీలో ఒక కొత్త హైకోర్టును నెలకొల్పే విషయాన్ని గురించి శ్రీ గజేంద్ర గడ్కర్ ప్రస్తావిస్తూ, "రాజ్యాంగం రీత్యా ఉద్దేశించబడిన యితర రాష్ట్రాలవలె ఢిల్లీ ఒక రాష్ట్రంగా రూపొందని పరిస్థితులలో ఇక్కడ ఒక హైకోర్టును నెలకొల్పటం సాధ్యమౌతుందా? "అని ప్రశ్నించారు

ఈ ప్రతిపాదనను గురించి ఆలోచించేటప్పుడు దీనికి సంబంధకలిగించే రాజకీయ అభిప్రాయములతో గాని యితర ప్రతిపాదనలతోగాని మనకు సంబంధం వుండకూడదని ఆయన అన్నారు. న్యాయపరిపాలనను యింకా పటిష్టం చేయాలనే లక్ష్యం ఒక్కటి మాత్రమే దృష్టిలో వుండాలని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు.

కమ్యూనిస్టుదేశాలతో వాణిజ్యంపై హ్యూమ్ వైఖరికి బ్రిటన్ ప్రజల హర్షం

ఎన్నికల దృష్ట్యా కన్సర్వేటివ్ పార్టీ ప్రతిష్ఠ ఇనుమడించిన సూచన

లండన్ ఫిబ్రవరి 16 (డి పి ఎ) క్యూబా తూర్పు యూరప్ దేశాలతో బ్రిటన్ వాణిజ్య సంబంధాలను సమర్థిస్తూ వాషింగ్టన్ చర్చలలో దృఢవైఖరిని వ్యక్తీకరించడం ఫలితంగా స్వదేశంలో బ్రిటన్ ప్రధాని హ్యూమ్ ప్రతిష్ఠ ఇనుమడించింది

రామన్న ఎన్నికలదృష్ట్యా ఈ ప్రతిష్ఠ ఆయనకు ఉపకరించగలదు

అంతర్జాతీయ రంగంలో బ్రిటన్ స్వతంత్ర వైఖరిని అవలంబించగలదనే దానికి ప్రధాని హ్యూమ్ వాషింగ్టన్‌లో చేసిన ప్రకటనలు విదర్శనంగా బ్రిటన్ ప్రజలు భావిస్తున్నారు

బ్రిటన్‌లో వివిధ రాజకీయ పక్షాలు రామన్న ఎన్నికల ప్రచారానికి పాటుయంత్రాంగాన్ని సిద్ధం చేసుకొంటున్నాయి

వచ్చే అక్టోబరు లోపుగా బ్రిటిష్ పార్లమెంటుకు ఎన్నికలు జరగాలి ప్రధాన మంత్రి కాబట్టి సాంప్రదాయ సిద్ధంగా యీ ఎన్నికల తేదీని పర్ఆలెక్ నిర్ణయించాలి.

మే నెలలో గాని జూన్ నెలలో గాని ఎన్నికలు జరగవచ్చునని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రధానమంత్రిగా హ్యూమ్ అధికారంలోకి వచ్చి రాబోవు మాసాలు అయింది కాబట్టి ఎన్నికలకు తయారవడానికి పర్ ఆలెక్ హ్యూమ్‌కు కొద్ది కాలమే మిగిలింది.

ప్రధాన మంత్రిగా ఎన్నికయ్యేముందు కన్సర్వేటివ్ పార్టీలోని ప్రత్యర్థులను సమర్థవంతంగా ఎదుర్కొనటం వల్ల మంత్రుల అభిమానాన్ని పార్లమెంటు గౌరవాన్ని ఆయన చూరగొన్నారు ఐరా బ్రిటిష్ ప్రజలలో అధికసంఖ్యాకులకు ఆయన యింకా సన్నిహితుడు కాలేదు.

ఆయన ప్రత్యర్థి హెరాల్డ్ విల్సన్ 19 సంవత్సరాలు పార్లమెంటులో వున్నారు, ఆయన తన 31వ ఏట కేబినెట్ మంత్రి అయ్యారు ఆయనకు ప్రజలతో మిక్కిలి సన్నిహిత సంబంధాలున్నాయి బ్రిటిష్ ప్రజలతో సంబంధాలు పెంచుకోవడానికి ఉపకరించే ఏ అవకాశాన్ని ఆయన జారవిడువరు

లేబర్ పార్టీకి విల్సన్ విశ్వాసంలేని వాయకుడు

ఎన్నికల తేదీ దగ్గర పడుతున్నందువల్ల కన్సర్వేటివ్ పార్టీ, లే

మలేసియాకు అమెరికా సంపూర్ణ సహాయం

బ్రిటిష్ ప్రధానికి హామీఇచ్చినట్టు రస్క్ ప్రకటన

వాషింగ్టన్ ఫిబ్రవరి 16 (రాయిటర్)

మలేసియాను తమ దేశ పూర్తిగా బలపరుస్తున్నదని బ్రిటిష్ ప్రధాని హ్యారల్డ్ విల్సన్‌కు ఇటీవల చర్చ జరిపిన సందర్భంలో తెలిపినట్టు అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ నిన్న ఇక్కడ అన్నారు

ఇండోనేషియా మలేసియా ప్రతిపత్తుల సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి ఇండోనేషియా ఫిలిప్పైన్స్ మలేసియా విదేశాంగ మంత్రుల సమావేశంలో మార్గం కనిపించగలదని రస్క్ ఆశాభావం ప్రకటించారు

"ప్రపంచంలోని మరే ప్రాంతంలో నైనా దురాక్రమణ జరిగితే ఎంత ప్రమాదకరమో ఆ ప్రాంతంలో దురాక్రమణ జరిగినా అంతే ప్రమాదమని ఆయన అన్నారు "శాంతిని పరిరక్షించగలరనే విశ్వసిస్తున్నాము" అని కూడా ఆయన అన్నారు.

పెకింగ్‌నుగుర్తించాలనిడిగాలే గైకొన్న నిర్ణయంపై వ్యాఖ్యానించ వలసినదని కోరగా కమ్యూనిస్టు చైనా, ఉత్తర వియత్నామ్ దేశాలు రెండూ ఆగ్నేయాసియాలో విధ్వంసకర విధానాన్ని అనుసరిస్తున్నాయని ఆయన అన్నారు.

తమను గుర్తించడంవల్ల ప్రభుత్వాలు మరింత రెచ్చిపోయే పక్షంలో దానిపూర్తిగా ఫ్రాన్స్ గుర్తించేకారణ భాగంలేని తమ అభిప్రాయం పడుతున్నట్టు ఆయన తెలిపారు. అప్పుడు మరింత ప్రమాదకర పరిస్థితి తలెత్తుతుందని తత్ఫలితం భవిష్యత్తులో శాంతిని పరిరక్షించడం సాధ్యమా అనే విషయాన్ని గురించి ఊహించి చెప్పడం కష్టమని ఆయన అన్నారు

దక్షిణవియత్నామ్

దక్షిణవియత్నామ్‌లో కమ్యూనిస్టు వియట్ కాంగ్ గెరిల్లాలపై పోరాటాన్ని కొనసాగించే విషయాన్ని ప్రస్తావిస్తూ అయుధాలు తరలిరావనిపిస్తే ఆ దేశ ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని. ఇక ముందట కార్యక్రమాన్ని సైగాన్ నిర్వహించాలని రస్క్ అన్నారు

ఆగ్నేయాసియా కమ్యూనిస్టులవల్ల శాంతంగా చూడాలనే నిర్ణయం ప్రకారం దక్షిణ వియత్నామ్‌ను పూర్తిగా బలపరుస్తామని ఆయన అన్నారు.

జర్మనీ సమస్య

జర్మనీ బెర్లిన్ సమస్యలపై అధ్యక్షుడు కెనెడీ సోవియట్ యూనియన్‌తో చర్చలు జరిపే అవకాశంలేదని రస్క్ అన్నారు.

ఈ సమస్యపై జరుపబడ్డ అభిప్రాయాలలో చాలా వ్యత్యాసాలు ఉన్నదని, చర్చలు జరపడానికి ప్రాతిపదిక కూడా లేదని ఆయన అన్నారు.

పనామా కాలువ

పనామా కాలువ వివాదాన్ని ప్రస్తావిస్తూ ప్రమాదం అంతలో మన కొత్త కాలువ తత్వమును చే ఎంతో కాలం పడుతుందని రస్క్ అన్నారు

తూర్పు పశ్చిమ ఆఫ్రికా రాజ్యాలలో ఇటీవలజరిగిన సంఘటనల దృష్ట్యా ఆఫ్రికా సమస్యలపట్ల అమెరికా మౌలిక దృక్పథంలో మార్పుడ లేదని వాయిస్ ఆఫ్ అమెరికా ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ ఆయనలన్నారు

క్యూబాకు ఆయుధాల అమ్మకం కొనసాగించాలని బ్రిటన్ నిర్ణయం గైకొనడం పట్ల అమెరికా వైఖరి సమీక్షించి ప్రత్యేకంగా కొన్ని దేశాల సమస్యలపట్ల అమెరికా వైఖరి మారవచ్చునని ఆయన అన్నారు "ఇతర దేశాల సమస్యలపట్ల అమెరికా వైఖరి మారవచ్చునని నేను అనుకుంటున్నాను" అని ఆయన అన్నారు.

అమెరికాకు కాంబోడియా అల్టిమేటమ్

బాంకాక్, ఫిబ్రవరి 16 ఎ యస్.పి

కాంబోడియాను తటస్థ రాజ్యంగా ఉంచే విషయమై చర్చించేందుకు సమావేశం ఏర్పాటుకాని పక్షంలో, కాంబోడియా పెకింగ్, హనోయ్‌లతో రహస్య సంబంధాలకు కుదుర్చుకొని, అమెరికాతో దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకోగలదని కాంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ నరోరమ్ సిహానౌక్ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

సహకారోద్యమం అభివృద్ధికి చర్యలు

జాతీయ సహకారాభివృద్ధి సంస్థ నూతన విధులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

దేశంలో సహకారోద్యమాన్ని విస్తృతపరచడంలో జాతీయ సహకారాభివృద్ధి సంస్థ నిర్వహించిన మాతృపాత్రను కేంద్ర సమాజ విభాగ, సహకార మంత్రిత్వ శాఖ వివరించింది

ఈ మంత్రిత్వశాఖకు చెందిన సహకార శాఖ, సహకారరంగ కార్యక్రమాలను, విధానాలను రూపొందించే జాతీయ సహకారాభివృద్ధి సంస్థను కార్యక్రమాలను అమలు జరిపే బాధ్యతను వహిస్తుంది ఈ సంస్థ నిర్వహించే విధులలో ముఖ్యమైనవి ఇవి:

(1) సహకారోద్యమ సమస్యల పరిశీలన, (2) రాష్ట్ర ప్రభుత్వాలతోను, రాష్ట్ర సహకార సమాజాలతోను సన్నిహిత సంబంధాలను నెరపుకొనడం, (3 సహకారోద్యమ ప్రగతినిసమీక్షిస్తూ వుండడం. (4) కేంద్ర సమాజ విభాగ సహకార మంత్రిత్వశాఖ కొత్త విధానాలను రూపొందించడానికి ప్రస్తుత విధానాలను సవరించడానికి ప్రాతిపదికగా వుండే సమాచారాన్ని సేకరించి, అమంత్రిత్వశాఖకు అందజేయడం,

జాతీయ సహకారాభివృద్ధి సంస్థ మూడు విభాగాలుగా ఏర్పడి విధులను నిర్వర్తిస్తుంది, పరపతి వ్యవహారాలు క్రయవిక్రయ వ్యవహారాలు ప్రాసెసింగ్ సౌకర్యాలు వాడకందార్ల సహకార సంఘాలు-యీ అంశాలపై దృష్టిసారించడం ఈ మూడు విభాగాలూ ప్రత్యేకంగా నిర్వర్తిస్తాయి ఈ సంస్థకు పలుగురు డెప్యూటీ డైరెక్టరు ఉంటారు

పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలు రద్దు చేసుకోవాలి

జనసంఘ ప్రధానకార్యదర్శి విజ్ఞప్తి

నాగపూర్ ఫిబ్రవరి 16 యు ఎన్.ఐ

పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకోవాలని అభిప్రాయం గా భారత దేశంలో ప్రవేశించిన 20 లక్షల మంది పాకిస్తానీయులను దేశం నుండి బహిష్కరించడానికి చర్యలు గైకొనాలని ప్రభుత్వానికి భారతీయ జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నిన్న విజ్ఞప్తి చేశారు

కాశ్మీర్ సమస్యపై భద్రతామండలిలో చర్చజరుగుతున్న సందర్భంలో ఇండియాను దూషించడానికే ఈ అల్లర్లను పాకిస్తాన్ రెచ్చగొట్టినదని నిన్న ఇక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు

ఉభయ దేశాలలోనూ మత సామరస్యాన్ని సాధించడానికి వీలుగా పాకిస్తాన్‌కు ముస్లిమ్‌లను భారత దేశానికి హిందువులను తరలి చాలనే అభ్యర్థనను ఆయన పునరుద్ఘాటించారు

క్యూబాతో వాణిజ్య ఒప్పందంపొడిగింపునకు జపాన్ నిర్ణయం

టోక్యో, ఫిబ్రవరి 16 (ఎ.పి)

క్యూబాతో జపాన్ కుదుర్చుకొన్న మూడేళ్ళ వాణిజ్య ఒప్పందం సాధించిన ఫలితాలలో అసంతృప్తికర పరిస్థితి కొంతవరకైనా తొలగించే ఉద్దేశ్యంతో ఆ ఒప్పందాన్ని పొడిగించడానికి జపాన్ నిర్ణయించినట్టు ఆర్థిక వ్యవహారాల పత్రిక "నిహాన్ కెజాయ్" నిన్న ప్రకటించింది.

ఈ ఒప్పందం 1961వ సంవత్సరం నుండి అమలులో ఉంది.

ఈ ఒప్పందాన్ని రద్దుపరచాలని ఉభయ పక్షాలలో ఎవరైనా కోరితే ప్రతి సంవత్సరం దానిని పొడిగించినట్లే పరిగణించాలని ఈ ఒప్పందం సూచిస్తున్నది.

1962వ సంవత్సరంలో ఉభయ దేశాల మధ్య మొత్తం 466 లక్షల డాలర్ల విలువగల సరుకుల వ్యాపారం పాగింది.

క్రీడాభూమి

ఐదవ క్రికెట్ టెస్ట్

559 పరుగులు చేసి ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్

కాన్పూర్, ఫిబ్రవరి 16 (పి టి ఐ.

భారత యం.సి.సి. జట్టులమధ్య ఇక్కడ జరుగుతున్న ఆఖరి క్రికెట్ టెస్టు పోటీలో నేటి రెండవరోజు ఆట ముగిసే సమయానికి భారత జట్టు ఒక వికెట్ నష్టానికి 8 పరుగులు చేసింది ఇంగ్లండ్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 559 పరుగులు చేసి డిక్లేర్ చేసింది

ఇంగ్లండుకు భారతజట్టుకు ఇండియాలో జరిగినపోటీలన్నిటిలో ఇంగ్లండ్ ఇంత స్కోరు సాధించడం ఇదే ప్రథమం: 1961-62లో బొంబాయిలో ఆడినప్పుడు 8 వికెట్ నష్టానికి 500 పరుగులు ఇంగ్లండ్ డిక్లేర్ చేసింది

బ్యాటింగ్ వికెట్‌లో జారినైట్, పీటర్ పర్‌ఫిక్ ఉభయులూ సెంచరీలు చేయడంవల్లనే ఇంగ్లండ్‌కు ఇంత ఎక్కువగా స్కోర్ లభించింది వారు ఇద్దరు 217 నిముషాలలో 191 పరుగులు చేసారు

గత బాలుగు టెస్టులలో ఇంగ్లాండ్‌కు సంభవించిన పరిస్థితి వేటి సాయంతోనికి భారత జట్టుకు తటస్థించింది. విచారంగా బ్యాటింగ్ చేయడం వల్లా ఇంగ్లాండ్ జట్టు ఓడిపోకుండా జాగ్రత్త పడ్డది భారత జట్టుకూడా ఈ పద్ధతే అవలంబిస్తుందా లేదా అనేది చూడవలసి ఉన్నది టాస్ గెలిచికూడా ఇంగ్లండ్‌ను ఎందుకు బ్యాట్ చేయమన్నామా అని పటౌడీనివాణ్ ఇప్పుడు విచారిస్తున్నారు. దీనికితోడు టిట్‌మస్ వేసిన బంతిని జైసింహా కొట్టగా దానిని పార్క్ పట్టుకున్నారు తత్ఫలితంగా ఐదుపరుగులకే జైసింహా అవుటయిపోడు పటౌడిని ఇది మరింత కుంగదీసింది.

ఇండియా ఫాలో ఆన్ కాకుండా ఉండాలంటే 360 పరుగులు చేయవలసి ఉన్నది

టెస్టునుకూడా డ్రా చేయగల శక్తి భారత జట్టుకు ఉన్నది

నిన్న ఆటముగిసేసమయానికి మూడు వికెట్ల నష్టానికి 252 పరుగులు చేసిన ఇంగ్లాండ్ జట్టు నేడు ఆట ప్రారంభించి మరి ఐదు వికెట్ల నష్టానికి అదనంగా 307 పరుగులుసాధించింది అంటే సిముపానికి ఒక పరుగుసాధించింది

335 పరుగులు సాధించినప్పుడు జైసింహా చేసిన బంతిని నైట్ కొట్టగా మంకీకీపర్ పటుకున్నారు ఈ బంతిని పట్టుకోవడానికి కొద్దిదూరం మంకీకీపర్ 15 అడుగుల దూరం పరుగెత్తాడు టెస్టు పోటీలలో నైట్ ఇత్తస్కోర్ సాధించడం ఇదే ప్రథమం. 275 నిముషాలలోనూ ఆయన 127 పరుగులు సాధించారు

పర్‌ఫిట్ కాను పాలౌన్న టెస్టు పోటీలలో ఆరు సెంచరీలు కొట్టారు నైట్ అవుటవగానే రంగంలో ప్రవేశించిన కెడ్రీతోపాటు కలిసి పర్‌ఫిట్ 97 నిముషాలలోనూ 98 పరుగులు చేసారు

టీ విరామ సమయానికి పూర్వమే కెడ్రీ పర్‌ఫిట్ ఉభయులూ అవుటయారు జైసింహా బౌలింగ్‌లో లెగ్ బిఫోర్ వికెట్‌తో కెడ్రీ అవుటయారు అప్పటికి ఆరు వికెట్లు కూడా అయిన 88 పరుగులు సాధించారు.

స్కోరు 474 పరుగులలో ఉండగా జైసింహా నిదానంగా బంతి విసరిన ఫలితంగా లెగ్‌బిఫోర్ వికెట్‌తో పర్‌ఫిట్ అవుటయారు

టీ విరామసమయానికి ఇంగ్లండ్ ఆరు వికెట్ల నష్టానికి 490 పరుగులు చేసింది అప్పుడుతమ మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్ చెస్తారనిభావించారు. కానీ ఆయన అవిధంగా చేయలేదు.

భారతజట్టులోగడ సాధించిన స్కోర్ కంటె ఎక్కువ స్కోర్ సాధించాలనే ఉద్దేశ్యంతోనే బహుశా ఆయన ఆట కొనసాగించి ఉండవచ్చు.

టీవిరామ సమయానంతరం 15 నిముషాలలో స్కోర్కు సాధించిన పరుగులతో కూడా ఇంగ్లండ్ స్కోరు 500 కు చేరింది. అక్కడికి మొదటి ఇన్నింగ్స్‌ను స్కిడ్‌డిక్లేర్ చేయక మరి 42 నిముషాల సేపు ఆట కొనసాగించారు. ఈ 500 పరుగులకే భారత రికార్డును అధిగమించినట్టు అయితే లోగడఇంగ్లండ్‌లో భారత జట్టుతో ఆడిన సందర్భంలోని 571 పరుగుల రికార్డును కూడా అధిగమించాలని ఆయన ఆశించి ఉండవచ్చు. కానీ చివరకు 8 వికెట్ల నష్టానికి 559 పరుగులు సాధించిన సమయంలో ఆయన డిక్లేర్ చేసారు. నేటి ఆట ముగియడానికి అప్పటికి మరి 18 నిముషాలు మాత్రమే వ్యవధి ఉన్నది.

ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసే సమయానికి స్కోర్కు 51 పరుగులు చేసి అవుటు కాకుండా ఉన్నారు.

పైగా నేసిన బాలును కొట్టి జైసింహా మొదటి ఓవర్ సాధించారు ఆఫ్ స్పిన్నర్ టిట్‌మస్ వేసిన బంతిని జైసింహా కొట్టగా స్టంప్స్ వెనుకఉన్న పార్థసారథి పటుకున్నారు.

నేటి విరామానంతరం తిరిగి ఎల్లుండి ఆట ప్రారంభమైనప్పుడు భారతజట్టు ఎంతో జాగ్రత్తగా ఆడవలసి ఉన్నది.

స్కోర్ వివరాలు

ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్:

బోలిప్ - సి. హనుమంతసింగ్, బి. నడ్కర్ణి	67
ఎడ్రిక్-సి. పటౌడీ, బి. బోర్డే	35
స్మిత్-సి. బోర్డే బి. గుప్తి	38
నైట్ - సి మంకీకీపర్, బి. జైసింహా	127
పర్‌ఫిట్ - ఎల్. బి డబ్ల్యు బి. జైసింహా	121
కెడ్రి-ఎల్. బి. డబ్ల్యు బి పటౌడి	38
పార్క్స్-బాట్ అవుట్	51
మోర్రిమోర్-సి అండ్ బి చంద్రశేఖర్	19
టిట్‌మస్-సి అండ్ బి నడ్కర్ణి	5
విల్సన్-బాట్ అవుట్	5
ఎక్స్‌ట్రాలు (బైస్ 29, లెగ్ బైస్ 9 నో బాల్స్ 2)	40
మొత్తం-8వికెట్లకూ (డిక్లేర్డ్)	559

వికెట్ల పతనం

1-68, 2-184, 3-174, 4-365, 5-458, 6-474, 7-520, 8-531.

బౌలింగ్ వివరాలు

జైసింహా	19/4/54/2
దురాని	26/3/49/0
చంద్రశేఖర్	36/7/97/1
గుప్తా	40/9/ 15/1
బోర్డే	28/4/78/1
నడ్కర్ణి	57/22/121/2
పటౌడి	8/1/10/1

ఇండియా మొదటి ఇన్నింగ్స్

జైసింహా-సి పార్క్స్ బి టిట్‌మస్	5
సుందరమ్-బ్యాటింగ్ —	4
మొత్తం-ఒక వికెట్‌కు	9

వికెట్ల పతనం:—1-9

బౌలింగ్ వివరాలు

పార్క్స్	2/1/5/0
నైట్	1/0/4/0
టిట్‌మస్	2/1/1/1

భారత, పాక్ చర్చలకు అనుకూల వాతావరణం అవసరం

భద్రతామండలి అధ్యక్షుని ప్రకటన: చర్చ తిరిగి నేటికి వాయిదా

ఐక్యరాజ్యసమితి ఫిబ్రవరి 16 (పి టి ఐ)

పాక్ విదేశాంగమంత్రి జుల్ఫికర్ అలీ భుట్టో తన ప్రభుత్వంనుండి ఆదేశాలనుపొందే వ్యవధి కల్పించే నిమిత్తం కాశ్మీర్ సమస్య చర్చను కొనసాగించేందుకు నిన్న రాత్రి ప్రారంభమైన భద్రతామండలి సమావేశం కొలదిసేపటి అనంతరం తిరిగి సోమవారం నాటికి వాయిదా పడినది,

సమావేశం వాయిదా కోరతూ బయటికి చెప్పిన కారణం పైన పేర్కొన్నదే అయినా, కాశ్మీర్ సమస్యపై తీర్మానం ప్రతిపాదిస్తే దేశీయ భద్రతామండలి పశ్చిమదేశాల కూటమిలో అయా ప్రభుత్వాలపై ఒత్తిడి చేయడానికై పాకిస్తాన్ ఆ దేశం పరిపక్షులైన పశ్చిమరాజ్యాల వారు తమ యత్నాలను కొనసాగించడం పూర్వపు తీర్మానాల ప్రాతిపదికపై, ఇండియా పాకిస్తాన్ ముఖాముఖి చర్చలు జరపాలన్నదే భద్రతా మండలి అభిమతంగా వక్రభాష్యం చెప్పడానికి వీలుగా ఇదే మరింత కుంగదీసింది.

ఇండియా ఫాలో ఆన్ కాకుండా ఉండాలంటే 360 పరుగులు చేయవలసి ఉన్నది

టెస్టునుకూడా డ్రా చేయగల శక్తి భారత జట్టుకు ఉన్నది

నిన్న ఆటముగిసేసమయానికి మూడు వికెట్ల నష్టానికి 252 పరుగులు చేసిన ఇంగ్లాండ్ జట్టు నేడు ఆట ప్రారంభించి మరి ఐదు వికెట్ల నష్టానికి అదనంగా 307 పరుగులుసాధించింది అంటే సిముపానికి ఒక పరుగుసాధించింది

335 పరుగులు సాధించినప్పుడు జైసింహా చేసిన బంతిని నైట్ కొట్టగా మంకీకీపర్ పటుకున్నారు ఈ బంతిని పట్టుకోవడానికి కొద్దిదూరం మంకీకీపర్ 15 అడుగుల దూరం పరుగెత్తాడు టెస్టు పోటీలలో నైట్ ఇత్తస్కోర్ సాధించడం ఇదే ప్రథమం. 275 నిముషాలలోనూ ఆయన 127 పరుగులు సాధించారు

పర్‌ఫిట్ కాను పాలౌన్న టెస్టు పోటీలలో ఆరు సెంచరీలు కొట్టారు నైట్ అవుటవగానే రంగంలో ప్రవేశించిన కెడ్రీతోపాటు కలిసి పర్‌ఫిట్ 97 నిముషాలలోనూ 98 పరుగులు చేసారు

టీ విరామ సమయానికి పూర్వమే కెడ్రీ పర్‌ఫిట్ ఉభయులూ అవుటయారు జైసింహాబౌలింగ్‌లో లెగ్ బిఫోర్ వికెట్‌తో కెడ్రీ అవుటయారు అప్పటికి ఆరు వికెట్లు కూడా అయిన 88 పరుగులు సాధించారు.

స్కోరు 474 పరుగులలో ఉండగా జైసింహా నిదానంగా బంతి విసరిన ఫలితంగా లెగ్‌బిఫోర్ వికెట్‌తో పర్‌ఫిట్ అవుటయారు

టీ విరామసమయానికి ఇంగ్లండ్ ఆరు వికెట్ల నష్టానికి 490 పరుగులు చేసింది అప్పుడుతమ మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్ చెస్తారనిభావించారు. కానీ ఆయన అవిధంగా చేయలేదు.

భారతజట్టులోగడ సాధించిన స్కోర్ కంటె ఎక్కువ స్కోర్ సాధించాలనే ఉద్దేశ్యంతోనే బహుశా ఆయన ఆట కొనసాగించి ఉండవచ్చు.

టీవిరామ సమయానంతరం 15 నిముషాలలో స్కోర్కు సాధించిన పరుగులతో కూడా ఇంగ్లండ్ స్కోరు 500 కు చేరింది. అక్కడికి మొదటి ఇన్నింగ్స్‌ను స్కిడ్‌డిక్లేర్ చేయక మరి 42 నిముషాల సేపు ఆట కొనసాగించారు. ఈ 500 పరుగులకే భారత రికార్డును అధిగమించినట్టు అయితే లోగడఇంగ్లండ్‌లో భారత జట్టుతో ఆడిన సందర్భంలోని 571 పరుగుల రికార్డును కూడా అధిగమించాలని ఆయన ఆశించి ఉండవచ్చు. కానీ చివరకు 8 వికెట్ల నష్టానికి 559 పరుగులు సాధించిన సమయంలో ఆయన డిక్లేర్ చేసారు. నేటి ఆట ముగియడానికి అప్పటికి మరి 18 నిముషాలు మాత్రమే వ్యవధి ఉన్నది.

ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసే సమయానికి స్కోర్కు 51 పరుగులు చేసి అవుటు కాకుండా ఉన్నారు.

పైగా నేసిన బాలును కొట్టి జైసింహా మొదటి ఓవర్ సాధించారు ఆఫ్ స్పిన్నర్ టిట్‌మస్ వేసిన బంతిని జైసింహా కొట్టగా స్టంప్స్ వెనుకఉన్న పార్థసారథి పటుకున్నారు.

నేటి విరామానంతరం తిరిగి ఎల్లుండి ఆట ప్రారంభమైనప్పుడు భారతజట్టు ఎంతో జాగ్రత్తగా ఆడవలసి ఉన్నది.

స్కోర్ వివరాలు

ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్:

బోలిప్ - సి. హనుమంతసింగ్, బి. నడ్కర్ణి	67
ఎడ్రిక్-సి. పటౌడి, బి. బోర్డే	35
స్మిత్-సి. బోర్డే బి. గుప్తి	38
నైట్ - సి మంకీకీపర్, బి. జైసింహా	127
పర్‌ఫిట్ - ఎల్. బి డబ్ల్యు బి. జైసింహా	121
కెడ్రి-ఎల్. బి. డబ్ల్యు బి పటౌడి	38
పార్క్స్-బాట్ అవుట్	51
మోర్రిమోర్-సి అండ్ బి చంద్రశేఖర్	19
టిట్‌మస్-సి అండ్ బి నడ్కర్ణి	5
విల్సన్-బాట్ అవుట్	5
ఎక్స్‌ట్రాలు (బైస్ 29, లెగ్ బైస్ 9 నో బాల్స్ 2)	40
మొత్తం-8వికెట్లకూ (డిక్లేర్డ్)	559

వికెట్ల పతనం

1-68, 2-184, 8-174, 4-365, 5-458, 6-474, 7-520, 8-531.

బౌలింగ్ వివరాలు

జైసింహా	19/4/54/2
దురాని	26/3/49/0
చంద్రశేఖర్	36/7/97/1
గుప్తా	40/9/ 15/1
బోర్డే	28/4/78/1
నడ్కర్ణి	57/22/121/2
పటౌడి	8/1/10/1

ఇండియా మొదటి ఇన్నింగ్స్

జైసింహా-సి పార్క్స్ బి టిట్‌మస్	5
సుందరమ్-బ్యాటింగ్ —	4
మొత్తం-ఒక వికెట్‌కు	9

వికెట్ల పతనం:—1-9

బౌలింగ్ వివరాలు

పార్క్స్	2/1/5/0
నైట్	1/0/4/0
టిట్‌మస్	2/1/1/1

నగరంలో ఘోర ప్రమాదం

(1వ పేజీ తరువాయి)

వారులా శోకమూర్తులై సాగిపోవడం కనిపించింది. గాయపడిన తమ బాలబాలికలను బుజాలపై వేసుకొని వెళ్లుతున్న తల్లిదండ్రులు వెక్కుమంటి కనిపించారు

21మంది ఆసుపత్రిలో వుండిపోవలసిన పరిస్థితి

200 మంది గాయపడ్డట్టు వార్తా సమాచారం వల్ల తెలుస్తున్నది. గాయపడిన వారిని వెంటనే ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు 21మందిమాత్రమే చికిత్సకై ఆసుపత్రిలోనే ఉంచి మిగిలిన వారికి అప్పటికప్పుడు చికిత్సచేసి పంపివేసారు

కూలిపోయిన గ్యాలరీలలో క్షుతగాత్రులకై అన్వేషణ

కూలిపోయిన గ్యాలరీలను తొలగించి అందులో క్షతగాత్రులెవరైనా చిక్కుకుపడిన ఉన్నారేమోనని వెతికేనిమిత్తం పోలీసులు మిలటరీ కార్మికులు పాల్గొన్నారు. అర్ధరాత్రి తరకు ఆ కార్యక్రమం సాగుతూ ఉన్నదని ఇయమ్ ఇ. అధికారి కల్నల్ మెహతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గాయపడినవారిలో ముగ్గురిని గాంధీ ఆసుపత్రిలో చేర్చగా, ఒకరికి చికిత్సచేసి పంపివేసారు మిగిలిన ఇద్దరు ఇంకా ఆసుపత్రిలో ఉన్నారు.

సుల్తాన్ బజార్, కాంచల్లి ఆసుపత్రులకు కూడా కొందరిని చికిత్సకై తీసుకొనిపోయారు.

సర్కస్ ప్రదర్శనాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆరోగ్యశాఖమంత్రి శ్రీ శివరామ్, పోలీసు పరిశ్రమలమంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య కూలిపోయిన గ్యాలరీవద్దకు వెళ్లి గాయపడినవారినిచూసారు ఆరోగ్యశాఖమంత్రి స్వయంగా ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లి గాయపడినవారికి చికిత్స ఏర్పాట్లను పరిశీలించారు

రేపటిరోజున ప్రదర్శనంలేదు. 18వ తేదీనాడు ప్రదర్శనం పునఃప్రారంభమౌతుంది.

సోవియట్ సర్కస్ డైరెక్టర్ వరోవిన్ ఈ విషాద సంఘటనపట్ల తమ విచారాన్ని ప్రకటించారు. గాయపడిన వారిపట్ల తమ సానుభూతిని ఆయన ప్రకటించారు.

దారుణ సంఘటనను కళ్లారా చూచినప్రజల వ్యాఖ్యలు

విస్మయకరంగా రంజాన్ పండుగ కావడం చానిక తోడు నేడు ఆదివారం కావడంతో ప్రజలు ఇసకవేస్తే రాలనంతగా క్రిక్కిరిసిపోయినందువే గ్యాలరీ కూలిపోయి ఉండవచ్చు. కాని ఈ ఘోర సంఘటన కళ్ళారా చూసిన ప్రజలు మొజంజాహి మార్కెట్ వద్దచేరి పరిపరి విధాలుగా వ్యాఖ్యానిస్తున్నారు, సర్కస్ గ్యాలరీలను ఎక్కడికక్కడ విడిభాగాలుగా కట్టడం పరిపాటి గదా అలాంటిది, వెదుళ్ళతో అందులో పడిఅందలతో స్టేడియంచుట్టూ ఎందుకు నిర్మించవలసి వచ్చిందని కొందరు ప్రశ్నిస్తున్నారు. సిమెంట్ గ్యాలరీ స్టేడియంలో వేసిఉండగా ఈ వెదుళ్ళ గ్యాలరీ అవసర మెందుకు వచ్చిందని మరికొందరు తమ సందేహాన్ని వ్యక్తంచేసారు.

ఏమైనా హైదరాబాద్ నగరంలో ఇంతటి ఘోరసంఘటన ఇటీవల ఎన్నడూ జరగలేదని మాత్రం చూసినవారంతా చెబుతున్నారు.

వేలం ప్రకటన

శికింద్రాబాదులోని 3వ అడిషనల్ జడ్జి, సిటీ సివిల్ కోర్టువారి వుత్తర్వు పత్రికారము (O. S నెం. 77/63), ది ఇండియన్ సిగరెట్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్, నెం. 3-5-945, అమీర్ పేట, హైదరాబాదు, వారు తయారుచేసిన 'స్టార్ కమాండ్' సిగరెట్లు 486 కార్టన్లు (18 500 డాం), మరియు అనేక తరగతులకు చెందిన పొగాకు పాకు — కార్టుల పత్రికారం) 3666 (. గ్రా. లు పైకంపెనివారి ఆవరణలో తే. 29-2-1964 వ తేదీ 3 గంటలకు (పాయంకాలము) బహిరంగముగా వేలము వేయబడగలదు. పూర్తి వివరములు మరియు వేలం పరతులును పాటు దారులు యీ క్రిందివారికుండి ఉదయం 8 మండి 10 గం. పాయంకాలము 6మండి 9 గంటల మధ్య కాలములలో పొంద గలరు.

(యం. సూర్యగుప్త)
అడ్వొకేటు-కమీషనరు.

6996, కలాసిగుడ,
శికింద్రాబాదు
తే: 15-2-1964

ఈ చిత్రమును మొదటిరోజు తప్పక చూడవలెను....
6వ వారం
బసంత్ హైదరాబాద్, అంజలి: సికింద్రాబాద్
మీ వ్యాధియాలపై సాధ్యమైన ముద్రవేసే మహత్తర చిత్రం!
మహామనసులు
ఇది సుందరి అందరి అందమైన సుందరి
శ్రీధరావు
నిర్మలమ్మ

తప్పక చూడవలెను....

శ్రీతులుగా మహిళల ఓరు

అలెప్పి, ఫిబ్రవరి 16 (పి టి ఐ)

పురుషుల కంటె మహిళలు ఉపన్యాసాలను శ్రద్ధగావింటారనీ, అందువల్ల మహిళా సమావేశంలో ప్రసంగించడం, తనకు ఎక్కువ ఇష్టమని కేరళ గవర్నర్ శ్రీ వి.వి. గిరి నిన్న ఇక్కడ మహిళాశాఖలో ఏర్పాటైనసమావేశానికి అధ్యక్షతవహించిన సందర్భంలో అన్నారు.

సరిహద్దు సంఘటనపై సంయుక్తంగా దర్యాప్తు

నేపాల్ ప్రతిపాదనకు ఇండియా అంగీకారం

కాట్మాండు ఫిబ్రవరి 15 (పి టి.ఐ)

గత వారంలో వీరాదు సరిహద్దులో జరిగిన సంఘటనపై నేపాల్‌తో కలిసి సంయుక్తంగా దర్యాప్తు సాగించడానికి భారత దేశం అంగీకరించింది

కొందరు భారతీయులకు, నేపాలీలకు మధ్యజరిగిన ఆగర్షణలో ఇద్దరు భారతీయులు మరణించారు, పలుగురు నేపాలీయుల జాడ తెలియడంలేదు.

ఈ దర్యాప్తుకు తేదీ నిర్ణయించలేదు

ఇప్పుడు దిగ్విజయంగా నడుస్తోంది :
నవరంగ్ & అజంతా
రోజు 3 ఆటలు : 3.00, 6.15, 9.30
అజంతాలో మాతృ స్త్రీలకు ప్రత్యేక స్థలం వుంది
జిందగి
జెమినీ వారి మహత్తర చిత్రం
సంగీతం: శంకర్ జైకిషన్
పాటలు : శైలేంద్ర, హసరత్ జైపురి.
నిర్మాత, దర్శకుడు : రామానంద్ సాగర్
తారలు :
వైజయంతిమాల, రాజేంద్రకుమార్
పృథ్వీరాజ్ కపూర్,
రాజ్‌కుమార్,
హెలెన్
మహమూద్
IZRA

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

హా. 6-00 నుండి రా: 9-30 వరకు

49.42 మీ. 3365 కిలోసై

(హైదరాబాద్ మాత్రమే)

6-30 హైదరాబాద్ ఎవరె 7.45 వార్తలు సమాప్తి

60.12 మీ (4990 కిలోసై)

హా 6-00 హైదరాబాద్ ఎ వరె 9-00 వార్తలు సమాప్తి.

49.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ము: 10-40 హైదరాబాద్ ఎ వరె

ఆకాశవాణి

మంగళవారం 18-2-64

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని (విజయవాడనుండి కిలె) 6-55 మాతృముఖావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ఈ మాసపాట 7-20 సంగీతకణిక (హిందీ) 7-30 మగం సం